



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### భళా.. ఇస్రో

పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగాన్ని విజయవంతం చేసి మరో అంతరిక్ష మైలురాయిని అధిగమించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు అభినందనలు. స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ అనేది ఆర్బిటల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని చాటే ఒక మార్గదర్శక మిషన్. ఇది భవిష్యత్తులో మానవ అంతరిక్షయానం మరియు ఉపగ్రహ సేవలకు కీలకంగా ఉపకరిస్తుంది. ఈ విజయం భారతదేశాన్ని చంద్రయాన్-4, మూన్ శాంపిల్ రిటర్న్ మరియు భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి ప్రతిష్టాత్మక లక్ష్యాలకు చేరువ చేసింది.

- నారా చంద్రబాబు నాయుడు


17

## జయహో..ఇస్రో!

- పీఎస్ఎల్వీ సి 60 ప్రయోగం సక్సెస్
- నిర్ణీత కక్ష్యలోకి టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలు
- డాకింగ్ టెక్నాలజీలో ఆమెరికా, రష్యా, చైనా సరసన భారత్

## బనకచర్ల..
# ఓ గేమ్ ఛేంజర్!

పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు




- గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి
- చరిత్ర తిరగరాసే ప్రాజెక్టు నా ఆశయం..
- మూడేళ్లలో బనకచర్లకు గోదావరి జలాలు
- మూడు నెలల్లో డీపీఆర్, టెండర్లు..
- హైబ్రీడ్ విధానంలోనూ నిధుల సేకరణ
- 80 లక్షల మందికి తాగునీరు...
- 7.5 లక్షల ఎకరాలకు సాగు నీరు లక్ష్యం
- నదుల అనుసంధానంతో నీటి కరవుండదు
- రిజర్వాయర్‌ల నిర్మాణంతో నీటి సమస్యకు చెక్
- తెలుగు రాష్ట్రాల్లో 90శాతం ప్రాజెక్టులు టీడీపీ ఘనతే

2

## 2,63,411 మందికి ఉద్యోగ ఉపాధి

- రాష్ట్రానికి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు
- క్లీన్ ఎనర్జీ పాలసీతో క్యూ కడుతున్న సంస్థలు
- 'ఎస్ఐపీబీ'లో ప్రాజెక్టులను ఆమోదించిన సీఎం చంద్రబాబు

3

తిరుమలలో టి.ప్రజాప్రతినిధుల

## సిఫార్స్ లేఖలను అనుమతిస్తాం

4

తెలంగాణ సీఎం లేఖకు ఏపీ సీఎం ప్రతి లేఖ

## ప్రజల మాటే ప్రభుత్వ బాట!

- ప్రజాభిప్రాయం మేరకే రాష్ట్రంలో పాలన
- అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

4

ఫిబ్రవరి 1 నుండి..

## భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంపు



- గ్రోత్ కారిడార్ల ఆధారంగానే పెంపుదల
- సగటున 15 నుండి 20 శాతం వరకు పెరుగుదల
- చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో తగ్గింపు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

6

## అప్పుడు బూతులు.. ఇప్పుడు నీతులు



- పేర్ని నానిపై డిప్యూటీ సీఎం పవన్ ఫైర్
- పేర్ని తప్పులే ఆయన కుటుంబసభ్యులను రోడ్డుకు లాగాయి
- ఇంట్లో ఆడవాళ్ల పేరుతో గోడౌన్ పెట్టించి, సెంటిమెంట్ డ్రామాలు
- నాగబాబుకు తొలుత ఎమ్మెల్సీ పదవి, తరువాతే మంత్రి
- ఇకపై నెలలో 14 రోజులు ప్రజల మధ్యనే

- వివరాలు 7లో..

## విశాఖ నగర అభివృద్ధి ప్రణాళికలో అక్రమాలు



- విజయసాయిరెడ్డి, అనుచరుల హస్తం
- విచారణ జరిపిస్తే వెలుగులోకి వాస్తవాలు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- వైసీపీ నేతల భూ కబ్జాలపైనే అర్జీలు
- వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి

9

## వర్థెల్లి మురళి అబద్ధాల కుతంత్రం – 8

వెన్నుపోటు.. గొడ్డలిపోటు పేటెంట్ జగన్‌దే

3

## చంద్రబాబు హయాంలో బీసీలకు అందలం

5

సీఎస్‌గా విజయానంద్ నియామకంపై పలువురు మంత్రుల హర్షం

## ఇక వితంతువులకు నేరుగా పెన్షన్లు



- స్పౌజ్ కేటగిరీ కింద 5,402 మంది ఎంపిక
- ఆరేడు నెలలకు ఎంపిక చేసే ధోరణికి స్వస్తి
- మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

9

# బనకచర్ల.. ఓ గేమ్ ఛేంజర్!

- గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి
- చరిత్ర తిరగరాసే ప్రాజెక్టు నా ఆశయం..
- మూడేళ్లలో బనకచర్లకు గోదావరి జలాలు
- మూడు నెలల్లో డీపీఆర్, టెండర్లు..
- హైబ్రిడ్ విధానంలోనూ నిధుల సేకరణ
- 80 లక్షల మందికి తాగునీరు...
- 7.5 లక్షల ఎకరాలకు సాగు నీరు లక్ష్యం
- నదుల అనుసంధానంతో నీటి కరవుండదు
- రిజర్వాయర్ల నిర్మాణంతో నీటి సమస్యకు చెక్
- తెలుగు రాష్ట్రాల్లో 90శాతం ప్రాజెక్టులు టీడీపీ ఘనతే
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): గోదావరి జలాలను బనకచర్లకు తరలించి తెలుగుతల్లికి జలహారతి ఇవ్వడం తన జీవితాశయమని, ఈ ప్రాజెక్టు ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చరిత్ర తిరగరాసే ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రంలో కరవనే మాట వినబడదన్నారు. నదుల అనుసంధానంతో భావితరాలకు నీటి సమస్య ఉండదన్నారు. గోదావరి జలాలను బనకచర్లకు తరలించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌లో పది సూత్రాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకూ సీమకు నీళ్లివ్వాలనే ఆలోచన ఎవరూ చేయలేదని అంటూ.. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఒక ఒప్పందం జరిగిందని, ఆ సందర్భంలో శ్రీశైలం నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కాల్వద్వారా నీరివ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు చెప్పారని గుర్తు చేశారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ, తమిళనాడుకు నీరిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

## 90శాతం ప్రాజెక్టులు నిర్మించిన ఘనత టీడీపీదే

'ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ, ఏపీలోవున్న 90 శాతం ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన ఘనత టీడీపీది. గండికోట, కండలేరు, సోమశిల ఇలా అనేక ప్రాజెక్టులు నిర్మించాం. 2014 రాష్ట్ర విభజన సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని 7 మండలాలను ఏపీకి ఇస్తేనే నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని ప్రధాని మోదీకి చెప్పగా.. 7 మండలాలను ఏపీలో కలుపుతూ ఆర్డినెన్స్ తెచ్చారు. నీటి విషయంలో ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశాను. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రారంభించి పూర్తిచేశాను' అని చంద్రబాబు అన్నారు.

## 80 లక్షల మందికి తాగునీరు...
## 7.5 లక్షల ఎకరాలకు సాగు నీరు

'గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగాపోయే 3 వేల టీఎంసీ నీటిలో కనీసం 300 టీఎంసీ నీటిని ఒడిసిపట్టడమే ఈ ప్రాజెక్టు చేపట్టడం వెనుక ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టు పూర్తైతే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుంది. మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాము. పోలవరంనుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ కాగా, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తాము. మూడోదశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాము. గోదావరి నీటిని కృష్ణా నదికి.. దానినుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు.. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తరలిస్తాము. ఈ ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. పెన్నా నది ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో కరవును అరికట్టవచ్చు' అని ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు.


## రిజర్వాయర్ల నిర్మాణంతో నీటి సమస్యకు చెక్

'ఉత్తరాంధ్రలో వర్షపాతం ఎక్కువగా ఉన్నా నీటి కొరత ఉంది. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవువల్ల సాగు దెబ్బతింది. సకాలంలో నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రతనాలసీమగా మార్చవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. మా ప్రభుత్వంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో తలసరి ఆదాయం 4-5 శాతానికి చేరింది. పట్టిసీమ రాకతో సకాలంలో పంట చేతికి అందుతోంది. 1970లో 371 టీఎంసీ నీరు, 1994లో 5,959 టీఎంసీ నీరు, 2024లో 4,114 టీఎంసీ నీరు సముద్రంలోకి పోయింది.

ఈ 50 ఏళ్లలో సగటున యేడాదికి 3 వేల టీఎంసీ నీరు గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. ఈసారి వరుణుడు కరుణించడం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతగా పనిచేయడంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 983 టీఎంసీ నీటి నిల్వ ఉంది. ప్రస్తుతం రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 729 టీఎంసీగా ఉంది. జనవరికి రిజర్వాయర్లలో 74 శాతం నీరు ఉండటం ఒక చరిత్ర. వర్షపు నీటిని సకాలంలో రిజర్వాయర్లకు పంపడంతో నీటిని నిల్వ చేయగలిగాము. నదుల అనుసంధానించి ఎక్కడికక్కడ రిజర్వాయర్లు కడితే రాష్ట్రంలో నీటి సమస్య అనేదే ఉండదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాం

గత పాలకుల అసమర్థత, అనాలోచిత నిర్ణయాల తో రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాం. భావితరాలకు ఉపయోగపడే గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుపై ప్రజల్లో చర్చ జరగాలి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు హైబ్రిడ్ విధానంలో ప్రైవేటు పార్టనర్ షిప్‌ను చేర్చే అంశాన్ని ఆలోచిస్తున్నాము. ఇప్పటికే ప్రాజెక్టు గురించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాను. డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తాము. సకాలంలో నిధులు అందితే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది అని చంద్రబాబు వివరించారు.




# క్యాన్సర్ ఆస్పత్రికి ఎన్నారై భారీ విరాళం

**అభినందించిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): అమరావతిలో నిర్మించనున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ఆర్ఐ, డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు భారీ విరాళమిచ్చారు. పల్నాడుజిల్లా అమరావతిమండలం అత్తులూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి కోటి రూపాయల చెక్కును విరాళంగా అందించారు. పేదల వైద్యంకోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీ కృష్ణ, ప్రతిభ దంపతులను సీఎం చంద్రబాబు అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ చెక్కును హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణకు సీఎం చంద్రబాబు తన చేతుల మీదుగా అందజేయనున్నారు. సీఎంను కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతోపాటు ఆమె తండ్రి నూతలపాటి సురేంద్రబాబు, ఇతర కుటుంబీకులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

# 2,63,411 మందికి ఉద్యోగ ఉపాధి

- రాష్ట్రానికి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు
- క్లీన్ ఎనర్జీ పాలసీతో క్యూ కడుతున్న సంస్థలు
- 'ఎస్ఐపీబీ'లో ప్రాజెక్టులను ఆమోదించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో 2,63,411మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా రాష్ట్రానికి రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈమేరకు సచివాలయంలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టులఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది.ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయి. వాటిపై ఎస్ఐపీబీ సమావేశంలో చర్చించారు. దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టుల్లో 9 కీలక ప్రాజెక్టుల స్థాపనకు సీఎం ఆమోదముద్ర వేశారు.ఈ 9ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి రూ.1,82,162కోట్ల పెట్టుబడులు రానున్నాయి. దాదాపు 2,63,411కు పైగా ఉద్యోగా వకాశాలు లభిస్తాయని అధికారులు సీఎంకు వివరించారు.

రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు పెద్దఎత్తున వస్తున్న సంస్థలకు భూకేటాయింపులతో సహా మౌలిక వసతులను శరవేగంగా కల్పించాలని, అదేవిధంగా ఒప్పందం ప్రకారం నిర్దిష్ట సమయంలోనే ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాల ద్వారా మరింతగా పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు.

### బీపీసీఎల్ సహా ప్రతిష్టాత్మక సంస్థల రాక

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో ఆరు వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ఏర్పాటు చేయనుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంతో 2,400 మందికి ఉపాధి కలుగనుందని చెప్పారు. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మిస్తారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ.88,747 కోట్ల ఆదాయం రానుందని తెలిపారు. అయితే 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

### విశాఖకు టీసీఎస్

విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రూ.80 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

### గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్

శ్రీ సత్యసాయి జిల్లా గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ 70.71ఎకరాల్లో మూడు దశల్లో వచ్చే ఆరేళ్లలో పూర్తయ్యేలా ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల గ్రీన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 2,381 మందికి ఉపాధి కలుగుతుంది.

### రాంబిల్లిలో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో రూ.1,174 కోట్లతో 1,500 మందికి ఉపాధి కలిగేలా బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీఎఫ్/ పర్టికల్ బోర్డు ప్లాంట్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పనుంది.

### క్లీన్ ఎనర్జీ పాలసీ సూపర్ సక్సెస్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన క్లీన్ ఎనర్జీ పాలసీతో పలు సంస్థలు భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి వస్తున్నాయి. కొత్తగా ఐదు సంస్థలు రూ.83 వేల కోట్ల పెట్టుబడితో వివిధ ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నాయి. దీంతో కేవలం క్లీన్ ఎనర్జీ రంగంలోనే రెండున్నల లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి.

### ఏఎం గ్రీన్ అమ్మోనియా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఏఎం గ్రీన్ అమ్మోనియా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడలో 592 ఎకరాల్లో మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత అమ్మోనియా మాన్యుఫాక్చరింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తోంది. రూ.12,000 కోట్ల పెట్టుబడితో నెలకొల్పుతున్న సంస్థలో 2,600 మందికి ఉపాధి లభించనుంది.

### జాన్ కోకిరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

జాన్ కోకిరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడలో 40 ఎకరాల్లో 2 గిగావాట్ల సామర్థ్యం కలిగిన ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను రూ.2,000 వేల కోట్లతో స్థాపించనుంది. దీంతో 500 మందికి ఉపాధి కలుగుతుంది.

### టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్

400 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ కర్నూలుజిల్లాలోని హొూసూరు,పెద్ద హుల్తిలో 1,800ఎకరాల్లో ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.2,000కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 1,380 మందికి ఉపాధి కలుగుతుంది.

### క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్

వైఎస్సాఆర్ జిల్లాలోని మైలవరం, కొండాపురం అలాగే నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్లలో మొత్తం 1,080 ఎకరాల్లో 119 మెగావాట్ల విండ్ పవర్, 130 మెగావాట్ల సోలార్ హైబ్రీడ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,000 కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 650 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయి.

### రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రాష్ట్రంలో తాజాగా 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. రాష్ట్రమంతటా 5 లక్షల ఎకరాల్లో రెండున్నర లక్షల మందికి ఉపాధి కలిగేలా 11 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుచేయనుంది.ఈ ప్రాజెక్టుమొత్తం 2028కల్లా పూర్తికానుంది.దీని ద్వారా రాష్ట్రానికి రూ.4,095 కోట్ల ఆదాయం రానుంది. నవంబర్ 19న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం తెలిపిన వివిధ ప్రాజెక్టుల పురోగతి గురించి కూడా ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం - 8

# వెన్నుపోటు.. గొడ్డలిపోటు పేటెంట్ జగన్‌దే

వెన్నుపోటుతో చంద్రబాబు అధికారానికి వచ్చారని వర్ధెల్లి మురళి రాయడం దుర్మార్గం. ఎన్నికైన మెజారిటీ శాసనసభ్యులు ప్రజాస్వామ్య బద్ధంగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ప్రభుత్వం దుష్టశక్తి బారిన పడకుండా ఉండేందుకు ఎన్‌టిఆర్ కన్నబిడ్డలందరూ ఏకంగా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి మద్దతు నిచ్చారు. తదనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిని చేశారు. ఇంత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సీఎంగారికి వెన్నుపోటు ఆపాదించడం దుర్మార్గం కాక మరేమిటి?

వెన్నుపోటు.. గొడ్డలిపోటు జగన్ కుటుంబ వారసత్వం. చేనేత వర్గానికి చెందిన మంగంపేట బెరైటీస్ గని యజమాని జింకా వెంకట నరసయ్య.. రాజారెడ్డికి చోటిచ్చాడనే కృతజ్ఞత లేకుండా చంపి తన గనిని దురాక్రమణ చేయడం నిజమైన వెన్నుపోటు. బీసీ శవంతోనే వైఎస్ కుటుంబ వైభవం ప్రారంభమైంది. రెడ్డి కాంగ్రెస్‌లో ఎంఎల్‌ఏగా గెలిచిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. కాళ్ల పారాణి ఆరకముందే పార్టీ ఫిరాయించి ఇందిరా కాంగ్రెస్‌లో చేరడం వెన్నుపోటు కాదా? కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు కొట్టేసిన జగన్ చివరకు కాంగ్రెస్ పార్టీని చీల్చడం నిజమైన వెన్నుపోటు. చిన్నాన్నను క్రూరాతిక్రూరంగా గొడ్డలిపోటుతో నరికి చంపిన హంతకుల్ని కాపాడడం నిజమైన వెన్నుపోటు. ఇలాంటివి ఎన్నెన్నో తమ వెన్నుపోట్లును చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం, చెప్పించడం జగన్ నైజం. వర్ధెల్లి మురళి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని టార్గెట్ చేసి ఆయనపై అబద్దాలు రాస్తే, నేను జగన్‌ను టార్గెట్ చేసి నిజాల్ని రాస్తాను. ఈ అక్షర యుద్ధంలో నిజందే పైచేయిగా మారి అంతిమంగా నష్టపోయేది జగనే. కనుక చంద్రబాబు వ్యక్తిత్వ హనన రాతల్ని వర్ధెల్లి మురళి మానుకోకపోతే ఆయన జగన్ ఇమేజ్‌ను డామేజ్ చేయడమే అవుతుంది. మురళి నిజమైన మేధావి అయితే శీలహనన రాజకీయాలు పక్కనపెట్టి వైసీపీ సిద్ధాంతం,ఆచరణ, అలాగే టీడీపీ సిద్ధాంతం, ఆచరణపై సైద్ధాంతిక పోరాటానికి రావాలి. అలాకాకుండా శీలహనన రాతేలే కొనసాగిస్తానంటే విధిలేని పరిస్థితుల్లో మేమూ ఎవరి శీలమేమిటో ప్రజలకు చెప్పాల్సివస్తుంది.

సూపర్ సిక్స్, పాలనా వైఫల్యం చెందారనే మురళి ఆరోపణ పచ్చి అబద్ధం. భారీగా పింఛన్ల పెంపుతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. బోగస్ పింఛన్లు తొలగించి నిజమైన పేదలకు పింఛన్లు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఉచిత గ్యాస్‌తో మహిళలు సంతోషంగా ఉన్నారు. ధాన్య సేకరణ,విపత్తు సహాయం, నీటి నిర్వహణతో రైతులు సంతోషంగా ఉన్నారు. పెద్దఎత్తున జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీలు సంతోషంగా ఉన్నారు. రోడ్ల నిర్మాణాలతో ప్రయాణీకులు సంతోషంగా ఉన్నారు. ఒకటవ తేదీనే జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్లు పొందుతూ వారూ సంతోషంగా ఉన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించనందున ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలూ సంతోషంగా ఉన్నారు. డిఎస్సీ ద్వారా 16,347ఉపాధ్యాయ నియామకాలు, 6,100 పోలీస్ నియామకాలు చేస్తున్న చర్యల పట్ల యువత సంతోషంగా ఉన్నారు. ప్రత్యేకించి ఆరు నెలల్లోనే నాలుగు లక్షలకోట్ల పెట్టుబడులు ఆకర్షించి పరిశ్రమలు,పోలవరం,అమరావతి నిర్మాణాలు న భూతో న భవిష్యతి అనే చందంగా జరుగుతున్నవి. ఇలా ఆరు నెలల్లోనే 400కు పైగా పనులు జరిగి.. కూటమి ప్రభుత్వం రికార్డు సాధించింది. రాష్ట్రంలో కక్ష సాధింపులు లేవు. కనుకనే జగన్ పర్యటనలు, వైకాపా ధర్నాలు చేయగలుగుతున్నారు. అదే జగన్ పాలనలో చంద్రబాబు, లోకేష్ పర్యటనలపై దాడులు చేశారు. ప్రతిపక్షాలు, ఉద్యోగుల ధర్నాలు అంటే గృహ నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టారు.

తానే పెంచి తానే చేసిన విద్యుత్ ధర్నాలలో పది లక్షలమందికి పైగా పాల్గొన్నారనేది పచ్చి అబద్ధం. ఆధర్నాలలో వైసీపీ కార్యకర్తలు 170 నియోజక వర్గాలలో సుమారు 50మందిలోపే పాల్గొన్నారు గాని ప్రజలు పాల్గొనలేదు. అధికారం ఉన్నప్పుడు లాండ్, శాండ్, వైన్, మైన్,గంజాయి,డ్రగ్స్, రేషన్ బియ్యం, ఎర్రచందనంలో విచ్చలవిడిగా దోచుకున్నారు. వీరు ఇప్పుడు జగన్ పర్యటనల్లో హడావుడి చేస్తున్నారు. ప్రజలుగాని,పద్ధతిగా ఉన్న వైసీపీ వారు పాల్గొనడంలేదు. చంద్రబాబు, లోకేష్,పవన్ కళ్యాణ్, పురందేశ్వరి పర్యటనలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. ఆత్మస్తుతి.. పరనింద ప్రచారాలు మానుకొని ఓటమిపై ఆత్మవిమర్శ చేసుకోకపోతే వైసీపీకి మనుగడ ఉండదు.

చైతన్యరథం

# ప్రజల మాటే ప్రభుత్వ బాట!

- ప్రజాభిప్రాయం మేరకే రాష్ట్రంలో పాలన
- అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పాలన కొనసాగించాలని, అధికారులు తమ పనితీరుతో ప్రజల్ని మెప్పించాలని, అప్పుడే ప్రజారంజక పాలన సాకారమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం సేకరించి అందుగు తగ్గట్టు అధికారులు పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌ను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఇకపై ప్రతి సోమవారం ఆర్టీజీఎస్ సమీక్ష ఉంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమ అమలుకు రీచ్‌ల్లో సీసీ కెమెరాలు, వాహనాల జీపీఎస్ ద్వారా పర్యవేక్షణ జరగాలని, ఇసుక విధానంపై ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజలనుంచి అభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు.

### ఆర్టీసీ, దేవాలయాలు, ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్

దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగులనుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను వేగంగా తెలుసుకుని తదనుగుణంగా ఆర్టీసీ పనితీరు మెరుగుపరుకోవచ్చన్నారు. బస్సు సమయానికి వచ్చిందా లేదా.? బస్సు డ్రైవర్, కండక్టర్లు, సమాచార, ఇతర సిబ్బంది ప్రవర్తన సంతృప్తిగా ఉందా లేదా అనే దానిపై ఈ క్యూఆర్ కోడ్‌ల ద్వారా అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో కూడా క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ముందుగా ఏడు పెద్ద దేవాలయాల్లో ప్రయోగాత్మకంగా ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, అక్కడి పరిసరాల పరిశుభ్రత, మౌలికసదుపాయాలు, నిర్ణీతవేళకు దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల నాణ్యత ఎలా ఉందనే అంశాలపై భక్తులనుండి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కూడా క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రోగులకు అందే సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉన్నారా? మందులు ఆసుపత్రిలో ఇచ్చారా? లేక బయట కొనుగోలు చేశారా? ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది? అనే ప్రశ్నల ద్వారా అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.

### రోడ్ల మరమ్మతులపైనా అభిప్రాయ సేకరణ

రాష్ట్రంలో రూ.860 కోట్లతో జరుగుతున్న రోడ్ల మరమ్మతులపైనా స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. తద్వారా ఏవైనా ఫిర్యాదులు, అసంతృప్తి ఉంటే దానికిగల కారణాలను విశ్లేషించి పనులు మెరుగుపరచాలన్నారు. ఇప్పటి వరకు 6,228 కి.మీమేర రహదారులపై గుంతలు పూడ్చినట్టు అధికారులు సీఎంకు వివరించారు. దీపం పథకం, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కూడా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. పింఛను పంపిణీలో కూడా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను ఇస్తున్నారా? లేదా అనేది జీపీఎస్ అనుసంధానం ద్వారా తెలుసుకోవాలన్నారు. బెల్టు షాపులు ఎక్కడైనా ఉన్నాయా? అన్న సమాచారాన్ని ప్రజల నుంచి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ప్రభుత్వ సామాజిక ఆస్తులకు జీఐఎస్

రాష్ట్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్తులను భౌగోళక సమాచార వ్యవస్థ (జీఐఎస్) ద్వారా గుర్తించే ప్రక్రియ కొలిక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. 15,425 పంచాయతీలకుగాను 2,044 పంచాయతీల్లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలనవి కూడా జనవరిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 47,34,097మంది పౌరులకు సంబంధించిన సమాచారం లేదని, అందులో ఇప్పటికే కొంతమంది డేటాను సేకరించామని, ఇంకా మిగిలిన 31.17 లక్షలమంది డేటా జనవరి నెలాఖరులోపు సేకరిస్తామన్నారు. అలాగే 6 ఏళ్ల వయసులోపున్న 10.23 లక్షలమంది చిన్నారులకు ఆధార్ లేదని, వాళ్లకు కూడా ఆధార్ ఇస్తామని అధికారులు తెలిపారు. 17 శాఖలకు సంబంధించి డేటా అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు.

డ్రోన్ల సేవలు రాష్ట్రంలో ఎవరికి అవసర ముందో ఆ సమాచారాన్ని సేకరించాలని ముఖ్య మంత్రి సూచించారు. రైతులకు డ్రోన్ల వినియోగం అందుబాటులోకి తెస్తే వారికి సమయంతోపాటు అదనపు ఖర్చు తగ్గుతుందన్నారు. ఇకనుంచి టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తోపాటు ఆడిట్ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం నుంచి పాలనలో గేరు మార్చబోతున్నామని, వేగం పెంచుతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ వేగానికి తగ్గట్టు అధికారులంతా పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## తిరుమలలో టి.ప్రజాప్రతినిధుల సిఫార్స్ లేఖలను అనుమతిస్తాం

### తెలంగాణ సీఎం లేఖకు ఏపీ సీఎం ప్రతి లేఖ

అమరావతి (చైతన్య రథం): తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారు. గత సంప్రదాయం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు ఇచ్చే విజ్ఞాపన ఉత్తరాలపై తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి, ఆర్జిత సేవలకు అవకాశం కల్పించాలన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తెలంగాణ ప్రజలకు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామితో వందల సంవత్సరాలుగా విడదీయరాని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని, తెలంగాణ నుంచి ప్రతి రోజూ వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, ఈ సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన లేఖలో గుర్తుచేశారు. ఈమేరకు తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ సీఎంకి రాసిన ప్రత్యుత్తరంలో పేర్కొన్నారు. శ్రీవారి దర్శనానికి అనేక రాష్ట్రాల నుంచి వచ్చే సామాన్య భక్తుల సౌకర్యం, రద్దీ, సులభంగా దర్శనం కలిగించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు జాతి సత్సంబంధాల నేపథ్యంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై అనుమతులు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీనుంచి ప్రతివారం ఏదైనా రెండు రోజుల్లో (సోమవారం నుంచి గురువారం వరకు) వీఐపీ బ్రేక్ దర్శనం (రూ.500/- టికెట్) కొరకు రెండు లేఖలు, స్పెషల్ ఎంట్రీ దర్శన్ (ఎస్ఇడి), (రూ.300/- టికెట్) కొరకు రెండు లేఖలు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ప్రతి లేఖతో ఆరుగురు భక్తుల వరకు దర్శనానికి సిఫారసు చేయొచ్చని చంద్రబాబు రాసిన లేఖలో స్పష్టం చేశారు.

## మాటిచ్చారు.. నెరవేర్చారు

### ఆరు నెలల్లో గుడిసెనుంచి పక్కా ఇంటికి..

### సీఎం పెద్దమనసుతో పేద కుటుంబంలో ఆనందం





తాడేపల్లి (చైతన్య రథం): పూరి గుడిసెలో ఉన్న కుటుంబాన్ని చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. డాబా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మాటిచ్చి ఆరు నెలలు తిరక్కుండానే ఆ కుటుంబాన్ని డాబా ఇంటికి యజమానులను చేశారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాకలో ఈ ఏడాది జులై 1న చంద్రబాబు ప్రారంభించారు. ఈక్రమంలో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్, సీతమ్మ దంపతుల ఇంటికి వెళ్లి పింఛను అందించారు. వారు గుడిసెలో నివాసం ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకుని సీఎం చలించిపోయారు. డాబా కట్టించి ఇస్తానని హామీ ఇచ్చి మంజూరు పత్రాన్ని అందజేశారు. తాజాగా ప్రభుత్వం డాబా నిర్మించి ఇవ్వడంతో జనవరి మొదటివారంలో దిగేందుకు గృహప్రవేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాములు కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు రుణపడి ఉంటామని తెలిపింది.

# చంద్రబాబు హయాంలో బీసీలకు సమున్నత గౌరవం

- సీఎస్‌గా బీసీ అధికారి నియామకం సీఎం నిబద్ధతకు నిదర్శనం
- బీసీలకు పెద్దపీట వేయటంలో చంద్రబాబుకు సాటి లేరు
- కొనియాడిన మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పాలనా యంత్రాంగంలో అత్యంత కీలక స్థానంలో బీసీ అధికారిని నియమించడం బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బలహీన వర్గాలను బలమైన వర్గంగా గుర్తించే ఏకైక నాయకుడు చంద్రబాబేనని మరోసారి నిరూపించుకున్నారని కొనియాడారు. బీసీ నాయకులకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం కల్పించడంలో తనకు తానే సాటి అని మరోసారి చాటి చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారి బీసీ అధికారి విజయానంద్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. డీజీపీ, టీటీడీ ఈవో, టీడీపీ రాష్ట్ర అధ్యక్ష స్థానాల్లో బీసీ నాయకులను నియమించి, సీఎం చంద్రబాబు.. ఆ వర్గాల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారన్నారు. సాటి బీసీ వ్యక్తికి ఇంతటి గొప్ప గౌరవం కల్పించినందుకు ఒక బీసీ నాయకునిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూటమి ప్రభుత్వ అంచనాలను అందుకునేలా విజయానంద్ పనిచేస్తారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు.

## బీసీలకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం



- సీఎస్‌గా విజయానంద్ నియామకమే తార్కాణం
- కేంద్ర, రాష్ట్రాల్లో బీసీలకు పలు ఉన్నత పదవులు
- సంతోషం వ్యక్తం చేసిన మంత్రి పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయకత్వంలో బీసీలకు మరో సారి పెద్దపీట వేశారని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా బీసీ అధికారి విజయానంద్ నియామకం ఆ వర్గాల పట్ల చంద్రబాబు నిబద్ధతతకు నిదర్శనమని కొనియాడారు. రాష్ట్ర పాలనా యంత్రాంగంలో అత్యంత కీలక స్థానంలో బీసీ వ్యక్తిని నియమించడం ఆ వర్గాలకు ముఖ్యమంత్రి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. రాజకీయ పరంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఉన్నత పదవులను బీసీలకు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. బీసీ నాయకులకు, అధికారులకు సమున్నత గౌరవం కల్పించడంలో తనకు తానే సాటి అని సీఎం చంద్రబాబు మరోసారి చాటి నిరూపించుకున్నారు. ఒక బీసీ నాయకునిగా సాటి బీసీ వ్యక్తికి ఇంతటి గొప్ప గౌరవం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూటమి ప్రభుత్వ లక్ష్యాలను విజయానంద్ విజయవంతంగా అమలు చేస్తారని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

# చంద్రబాబు హయాంలో బీసీలకు పెద్ద పీట

- సీఎస్‌గా బీసీ అధికారి విజయానంద్ నియామకం హర్షణీయం
- టీటీడీ ఈవో, డీజీపీ పదవుల్లోనూ బీసీ అధికారులే
- గత ప్రభుత్వంలో బీసీలకు అన్నింటా అన్యాయం
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బీసీ వ్యక్తి అయిన విజయానంద్ నియామకం చంద్రబాబుకు, ఎన్డీయే ప్రభుత్వానికి బీసీలపై ఉన్న గౌరవాన్ని తెలియచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీలపై దాడులు జరిగాయని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. గత ప్రభుత్వం బీసీలకు చేసిందేమీ లేదన్నారు. అందుకు భిన్నంగా రాష్ట్ర పాలనా వ్యవస్థకు అత్యంత కీలకమైన పభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో విజయానంద్‌ను, అదే విధంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన టీటీడీ ఈవోగా బీసీ వర్గాలకు చెందిన అధికారి శ్యామలారావును, డీజీపీగా ద్వారకా తిరుమలరావును నియ మించడం ఆ వర్గాల పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిబద్ధతలను తెలియజేస్తోం దని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం ముమ్ముందు బీసీలకు మేలు చేకూర్చే మరిన్ని పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# చంద్రబాబు నేతృత్వంలో బీసీలకు అందలం

- సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్ నియామకంపై మంత్రి సవిత హర్షం
- సీఎస్‌గా తొలిసారి బీసీ అధికారి
- టీటీడీ ఈవో, డీజీపీ పదవుల్లోనూ బీసీలకే అవకాశం
- పలు కీలక పదవుల్లో బీసీ నేతలు

అమరావతి (చైతన్యరథం): బీసీల పట్ల నిబద్ధతను సీఎం చంద్రబాబునాయుడును మరోసారి చాటుకున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత కొనియాడారు. నూతన సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్‌ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు... బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్‌కు సీఎం చంద్రబాబుకు అవకాశమిచ్చారన్నారు. ఏపీ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఓ బీసీ అధికారి సీఎస్‌గా నియమితులవ్వడం గర్వంగా ఉందన్నారు. బీసీ బిడ్డకు కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

### బీసీలకు కీలక బాధ్యతలు

చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిస్తోందని మంత్రి సవిత తెలిపారు. తన కేబినెట్‌లో మంత్రులుగా ఎనిమిది మందికి అవకాశమిచ్చారన్నారు. మరో బీసీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడిని శాసన సభ స్పీకర్‌గా నియమించారన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్ నిమియతులయ్యారన్నారు. సీఎస్‌తోపాటు డీజీపీ ద్వారకా



తిరుమలరావు, టీటీడీ చైర్మన్ శ్యామలరావు కూడా బీసీలు కావడం గర్వకారణమన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కీలకమైన పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములు చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

# బీసీలపై సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం

- కూటమి ప్రభుత్వం బీసీల పక్షపాతి
- సీఎస్‌గా విజయానంద్ నియామకంపై మంత్రి అనగాని హర్షం

అమరావతి (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని సీఎం చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన విజయానంద్‌కి రాష్ట్రంలో అత్యంత కీలకమైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) పదవిని అప్పగించటమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీ, ఎస్సీ వర్గాల పక్షపాతి అనే విషయం మరోసారి రుజువయిందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపించడంలో సీఎస్‌గా విజయానంద్ విజయవంతంగా పని చేయగలరని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన విజయానంద్‌కి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సీఎస్‌గా విజయానంద్ ఎంపిక హర్షణీయం

- టీడీపీతోనే బీసీలకు సామాజిక న్యాయం
- చంద్రబాబుకు ఎప్పుడూ రుణపడి ఉంటాం
- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన అధికారిని ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా నియమించి ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలపై ఉన్న నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారని గౌడ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. నూతన సీఎస్‌గా విజయానంద్‌ను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు అండగా నిలిచి రాజ్యాధికారంలో ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం, ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని స్పష్టంచేశారు. బీసీలపై సంపూర్ణ విశ్వాసంతో 8మందికి మంత్రి పదవులు,బీసీ బిడ్డకు కీలకమైన ముఖ్య కార్యదర్శి పదవీ బాధ్యతలు అప్పగించడం సంతోషంగా




ఉందన్నారు. ఈనిర్ణయం రాష్ట్రంలో బీసీలలో ఒక నమ్మకం, నూతనో త్తేజం, ఆశలను చిగురింప జేసింది.. సీఎంకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో బీసీ నేతలు, అధికారులకు ఎప్పుడూ సముచిత గౌరవం ఉంటుందని చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, టీటీడీ చైర్మన్ శ్యామలరావు కూడా బీసీలు కావడం తమకెంతో గర్వకారణమన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను ఖాతరు చేయలేదని, వారిపై రాక్షసంగా వ్యవహరించారని విమర్శించారు.

## ఫిబ్రవరి 1 నుండి..

# భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంపు

- గ్రోత్ కారిడార్ల ఆధారంగానే పెంపుదల
- సగటున 15 నుండి 20 శాతం వరకు పెరుగుదల
- చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో తగ్గింపు
- రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి




అమరావతి (చైతన్యరథం): వచ్చే ఫిబ్రవరి 1వ తేదీ నుండి రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏపీ ప్రాంతంలో ఎంతెంత పెంచాలి, ఎక్కడ తగ్గించాలి అనే అంశాలపై పూర్తి నివేదికను జనవరి 15వ తేదీ కల్లా ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లిలోని ఐజీ కార్యాలయంలో సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విచ్చలవిడి అప్పుల భారం నుండి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని, అయితే రాష్ట్రానికి ఆదాయం కూడా అవసరమని, ఈ నేపథ్యంలోనే రిజిస్ట్రేషన్ విలువలు పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఎక్కడెక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో, ఎక్కడ భూమి మార్కెట్ రేట్లు బాగా పెరిగాయో అక్కడ మాత్రమే రిజిస్ట్రేషన్ విలువలను పెంచుతామని చెప్పారు. గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువల పెంపును శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా చేసుకుంటూ వెళ్లిందని, దీంతో చాలా చోట్ల భూమి వాస్తవ విలువల కంటే రిజిస్ట్రేషన్ విలువలు అధికంగా ఉన్నట్లుగా తమ పరిశీలనలో తేలిందన్నారు. అటువంటి ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలను తగ్గిస్తామని చెప్పారు. ఇలా విలువలు తగ్గించడం చరిత్రలో ఇదే మొదటిసారని చెప్పారు. విలువలు పెరిగే చోట సగటున 15 శాతం నుండి 20 శాతం వరకు పెంపుదల ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖలోనే వస్తుండగా, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలోనూ 10 శాతం వరకు గ్రీవెన్స్ వస్తున్నాయని చెప్పారు. వీటిన్నంటినీ పరిష్కరించే దిశగా తాము చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ఏడాదితో పోల్చితే గత ఆరు నెలల్లో ఒక్క సెప్టెంబర్ మాసంలో తప్ప మిగిలిన అన్ని నెలల్లోనూ అదనపు ఆదాయమే వచ్చిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి తాము టార్గెట్‌గా పెట్టుకున్న 9,500 కోట్ల రూపాయల లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి తన స్వార్థం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను చాలా ఇబ్బందులు పెట్టారని, కానీ తమ ప్రభుత్వం వారితో స్నేహ పూర్వకంగా ఉంటూ సమస్యలన్నీ పరిష్కరిస్తుందని చెప్పారు. భూ వివాదాలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, ఇప్పటికి లక్షా 70 వేల ఫిర్యాదులు రాగా 11 వేల ఫిర్యాదులను అక్కడిక్కడే పరిష్కరించినట్లు చెప్పారు. అయితే ఇలా పరిష్కరించిన సమస్యలను ముందుగానే ఎందుకు చేపట్టలేదంటూ సంబంధిత అధికారులను కూడా ప్రశ్నిస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విలేకరుల సమాశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఐజీ శేషగిరిబాబు కూడా పాల్గొన్నారు.

---

## కేంద్రం నుంచి

# పెండింగ్ నిధుల సాధనకు కృషి



- 8,9 తేదీల్లో హోంమంత్రి అమిత్ షాను కలుస్తాం
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
- హోంమంత్రి అనిత సమీక్షకు హాజరు

విజయవాడ(చైతన్యరథం): విభజన హామీలలో భాగంగా పెండింగ్‌లో ఉన్న, కేంద్రం నుంచి హోంశాఖకు రావాల్సిన నిధుల కోసం కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విభజన హామీలలో ఒకటైన 118 కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు, విపత్తు నిర్వ హణకు రావాల్సిన రూ.1150 కోట్లు, పోలీసుస్టేషన్లు, జైళ్ల ఆధునికీకరణ పెండింగ్ నిధులు తీసుకువచ్చేలా తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంశాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యుడైన ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి సోమవారం రాష్ట్ర సచివాలయంలో హోం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్షించారు. తన పేషీకి వచ్చిన కేశినేనికి సాదర స్వాగతం పలక గా హోంమంత్రి అనితకు పుష్ప గుచ్ఛం అందించి ఎంపీ శాలువాతో సత్కరించి వెంక టేశ్వరస్వామి కొండపల్లి బొమ్మను బహూకరించారు. సమీక్ష అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ పోలీసుస్టేషన్లు, జైళ్లు ఆధునికీకరించేందుకు కేంద్రం నుంచి రావా ల్సిన నిధుల కోసం హోంమంత్రి అనితతో కలిసి కృషిచేస్తానని తెలిపారు. కేంద్ర హోం శాఖ కమిటీలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హోంమంత్రి అనిత నేతృత్వం లో జనవరి 8, 9 తేదీల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి వివరిస్తామని చెప్పారు. అలాగే గ్రే హౌండ్స్, అప్పా వంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తా నని వివరించారు. ఈ సమీక్షలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్ఐబీ ఎస్పీ గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, అగ్నిమాపక శాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## కూటమి ప్రభుత్వం వచ్చాక..

# లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి



- వచ్చే మార్చిలోగా మరో 50 వేలు పూర్తిచేయాలి
- పూర్తయిన ఇళ్లకు త్వరలో గృహప్రవేశాలు
- మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు
- సమీక్షలో మంత్రి పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. వచ్చే మార్చి నాటికి మరొక 50వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయటానికి లక్ష్యాలను నిర్దేశించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న గృహనిర్మాణాలపై మంత్రి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిర్మాణాలు పూర్తయిన లక్ష ఇళ్లను త్వరలో ప్రారంభించి లబ్ధిదారులుకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఒక జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని, మిగిలిన జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఇళ్ళు నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అవసరమైతే ఆయా శాఖల మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిధులు విడుదలకు మంత్రుల స్థాయిలో చర్చిస్తామన్నారు.

ప్రతీ రోజు జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించాలని, ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారీ సందర్భంగా రాష్ట్రంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవాలకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.రాజబాబు వివరించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ జీ.వీ.ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు జయరామాచారి, నాగభూషణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అప్పుడు బూతులు.. ఇప్పుడు నీతులు

- పేర్ని నానిపై డిప్యూటీ సీఎం పవన్ ఫైర్
- పేర్ని తప్పులే ఆయన కుటుంబసభ్యులను రోడ్డుకు లాగాయి
- ఇంట్లో ఆడవాళ్ల పేరుతో గోడౌన్ పెట్టించి, సెంటిమెంట్ డ్రామాలు
- వైసీపీ పాలనమీద కూటమి పాలన వంద రెట్లు మేలు
- నాగబాబుకు తొలుత ఎమ్మెల్సీ పదవి, తరువాతే మంత్రి
- ఇకపై నెలలో 14 రోజులు ప్రజల మధ్యనే



అమరావతి (చైతన్యరథం): అధికారంలో ఉన్నప్పుడు బూతులు తిట్టినవారే.. ఇప్పుడు నీతులు చెబుతున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్ని నానిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డారు. తనపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఇంట్లో ఆడవాళ్లను టార్గెట్ చేస్తున్నారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలకు పవన్ కౌంటర్ ఇచ్చారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ సోమవారం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అనేక విషయాలు ప్రస్తావించారు. భార్య జయసుధ పేరుతో గిడ్డంగి పెట్టమని పేర్నికి ఎవరు చెప్పారు. ఎవరు పెట్టించారని ప్రశ్నించారు. రేషన్ బియ్యాన్ని మాయం చేసింది..అందుకు జరిమానా చెల్లించింది నిజం కాదా అని నిలదీశారు. ఇంట్లో ఆడవాళ్ల పేరుతో గోదాములు నిర్మించారని..ఇప్పుడు మళ్లీ వారిపేరుతో సెంటిమెంటు నీతులు చెబుతున్నారని దుయ్యబట్టారు. పేర్ని జయసుధను లక్ష్యంగా చేసుకుని కక్ష సాధించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు చేసినట్టుగా, ఇంట్లోని ఆడవారిని లక్ష్యంగా చేసుకుని తాము బూతులు తిట్టడంలేదన్నారు. పౌరసరఫరాల శాఖ పరిధిలో ఓ గోడౌన్‌లో భారీగా బియ్యం నిల్వలు మాయమయ్యాయి. అక్రమాలు జరిగిన గోడౌన్ పేర్ని జయసుధ పేరు మీద ఉంది. అందువల్ల చట్టపరంగా కేసులో జయసుధ పేరు పెట్టాల్సి ఉంటుంది. తప్పు జరిగిందని తెలిసే గోడౌన్ యజమానులుగా వారు, తప్పును ఒప్పుకొని అప్పటికప్పుడు రూ.1.7 కోట్ల జరిమానా కట్టడానికి ముందుకు వచ్చారు. మరి తప్పు జరిగినప్పుడు దోషులుగా వారి పేరు పెట్టడంలో తప్పేముంది. దీనిలో కక్ష సాధింపు ఎక్కడుందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. పేర్ని నాని తప్పులు చేశారని.. ఆ తప్పులే ఇప్పుడు ఆయన కుటుంబ సభ్యులను రోడ్డుకు లాగాయని వ్యాఖ్యానించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు.. వైసీపీ నాయకులు బరితెగించి మాట్లాడారని.. సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులపైనా ఇష్టానుసారం వ్యాఖ్యలు చేశారని అన్నారు. కానీ.. ఇప్పుడు మాత్రం నీతులు చెబుతున్నారని దుయ్యబట్టారు. అధికారం పోయినా.. అహంకారం పోలేదన్నారు.

## వంద రెట్లు మేలు

గతంలో వైసీపీ తొలి ఆరు మాసాల పాలనను.. ఇప్పుడు ఎన్డీయే కూటమి ఆరు మాసాల పాలనను బేరీజు వేయాలని వైసీపీ నేతలకు పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. వైసీపీ పాలన కంటే వంద రెట్లు మెరుగ్గా తమ పాలన ఉందన్నారు. మాకు చాలా సమస్యలు ఉన్నాయి. ప్రజల అంచనాలు చూస్తే భారీగా ఉన్నాయి. ప్రతి నెల జీతాలు, పెన్షన్లు సమయానికి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటి వరకు వ్యవస్థలను సంస్కరించామని, వైసీపీ హయాంలో ధ్వంసమైన వ్యవస్థలను బాగు చేశామని.. ఇప్పుడు ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు.

## తొలుత ఎమ్మెల్సీ, తరువాత మంత్రి

పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కబోతోందని అధికారిక ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. జనసేనలో పవన్‌తో పాటు కీలకంగా వ్యవహరించిన నాగబాబుకు మంత్రి పదవి ఖరారయింది. ఈ విషయమై పవన్ మాట్లాడుతూ నాగబాబును మొదట ఎమ్మెల్సీని చేస్తామని, ఆ తర్వాత మంత్రి పదవి ఇవ్వడం గురించి ఆలోచిస్తామని స్పష్టం చేశారు. కుల సమీకరణాలతో, బంధు ప్రీతితో తన సోదరుడు నాగబాబును ఎమ్మెల్సీని చేయడం లేదని, పార్టీలో తనతోపాటు సమానంగా చాలాకాలం నుంచి కష్టపడుతూ వస్తున్నారు కాబట్టే ఆ పదవి దక్కనుందని చెప్పారు. రాజకీయాల్లో కులం ప్రామాణికం కాదని, పనితీరే కొలమానం అని అన్నారట. రాజ్యసభ సీటును నాగబాబు త్యాగం చేశారని, కాబట్టి ఎమ్మెల్సీ చేద్దామనుకుంటున్నామన్నారు.

## నెలలో 14 రోజులు జిల్లాలోనే..

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార వ్యవస్థను చిందర వందర చేశారని, దాన్ని గాడిన పెట్టే పనిలోనే కూటమి ప్రభుత్వం ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇకపై నెలలో 14 రోజులు ప్రజల మధ్యే ఉంటానని, అందుకు అనుగుణంగా జిల్లా పర్యటనలు ఉంటాయని తెలిపారు. దశాబ్దన్నర కాలంగా నేను రాజకీయాల్లో ఉన్నా. ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలగాలి. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉన్న సమయం సరిపోవడం లేదు. సమస్యలకు పరిష్కారాలు వెతికేలోపు వంద పిటిషన్లు వస్తున్నాయి. చాలా మంది తమ సమస్య పరిష్కారమవుతుందని ఆశించి వస్తున్నారు. అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలి. నెలలో 14 రోజులు జిల్లా పర్యటనలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అయితే, ఒక జిల్లానా..లేక రెండా.. అనేది చూడాలి. సెక్యూరిటీ, బస, ఆహార వసతులను కూడా చూసుకోవాలని పవన్ అన్నారు

## పనితీరు మెరుగుపడాలి

అధికార వ్యవస్థలో ప్రజల సమస్యలపై స్పందన కరవైంది. అధికార వ్యవస్థలో సమయపాలన సరిగా లేదు. గత ఐదేళ్లలో ఏపీలో అధికార వ్యవస్థ పనితీరు అట్టడుగు స్థాయికి వెళ్లిపోయింది. నాణ్యత పరిశీలన లేకపోవడంతో ఇప్పుడది అలవాటు అయిపోయింది. ఆ అలవాటును మాన్పించడానికి మాకు సమయం పడుతుంది. ఈ క్రమంలో అధికారులు కొంత ఇబ్బంది పడొచ్చు. శని, ఆదివారాలు విశ్రాంతి తీసుకోవాలంటే, మిగిలిన రోజులు బాగా పని చేయాలి. అధికార యంత్రాంగాన్ని పటిష్టం చేయడమే జిల్లాల పర్యటన ఉద్దేశం. గత ఐదేళ్లలో లంచాలు లేకుండా బదిలీలు జరగలేదు. మేము అధికారం చేపట్టిన తర్వాత మెరిట్ ఆధారంగా పోస్టులు ఇచ్చాం. కొంతమంది జాబితాలో తమ పేర్లు చూసుకుని ఆశ్చర్యపోయారు. పేరు తప్పు పడిందేమోనని అనుకున్నారు. నా పరిధిలో ఉండే అధికారులను చాలా స్పష్టతతో కేవలం మెరిట్ ఆధారంగా నియమించాం. దీన్ని కింది స్థాయి వరకూ తీసుకెళ్లాలి. ప్రతిభ ఆధారంగా మిమ్మల్ని ఏ స్థాయిలో ఉంచామో.. మీ కింది వారినీ అలాగే తీసుకోవాలని చెప్పాను. లంచాలు లేకుండా చూడాలని సూచించా. అవినీతి, లంచగొండితనం చాలా మందిలో జీర్ణించుకుపోయాయి. వీటిని నిర్మూలించాలని పవన్ అన్నారు.

# విద్యుత్ చార్జీల భారమంతా జగన్ మాయ

- సర్దుబాటు, ట్రూ ఆప్ చార్జీల పేరుతో మోత మోగించిన ఘనుడు
- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారు నాయక్



మంగళగిరి (చైతన్యరథం): గత వైకాపా జగన్ రెడ్డి సర్కారు అధికారంలో ఉండగా వరసగా ఐదు ఏళ్ళ పాటు చార్జీల పెంపు అనే పదం వాడకుండా ఇంధన సర్దుబాటు, ట్రూ ఆప్ చార్జీల పేరుతో బిల్లుల మోత మోగించారని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు యం దారు నాయక్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నుంచి మోత మొదలుపెట్టారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచటం లేదని అంటూ వార్షిక వ్యయ నివేదికలను సమర్పించే సమయంలో ఘనంగా ప్రకటించడం, ఆ తర్వాత ట్రూ ఆప్ ,ఇంధన సర్దుబాటు పేరిట భారం వేయటం, ఇదే జగన్ రివాజుగా పెట్టుకున్నారన్నారు. ట్రూఅప్ చార్జీల వరుస బాదుడుతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని గ్రహించిన జగన్, పెంపు ప్రతిపాదనలపై ఈఆర్‌సీ వెంటనే ఆమోద ముద్ర వేయకుండా 'మేనేజ్' చేసుకున్నారన్నారు. మరీ ముఖ్యంగా ఎన్నికల ముందు చాలా జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. సహజంగా డిస్కమ్‌ల ప్రతిపాదనలపై 90 రోజుల్లోనే ఈఆర్‌సీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చేంత వరకూ ఈఆర్‌సీ 2022, 2023 ట్రూఅప్‌పై నిర్ణయం తీసుకోలేదు. అదే సమయంలో ఈఆర్సీ ఆమోదం లేకుండానే డిస్కమ్‌లు జనం నుంచి చార్జీలు వసూలు చేసి దొంగ దెబ్బ తీశా యన్నారు. ఈ భారం రూ.2869 కోట్లని చెప్పారు. ఇక జగన్ పాలనలో చివరి ఏడాదిలోనూ ట్రూఅప్ చార్జీల ప్రతిపాదనలను ఈఆర్‌సీకి పంపేందుకు డిస్కమ్‌లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. చివరిగా ఏకంగా రూ.12,849 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. దీనిపైనా.. ఈఆర్‌సీ తన నిర్ణయాన్ని పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఎన్నికలు ముగిసి, కూటమి సర్కారు వచ్చాక 2022%-%23లో రూ.6702 కోట్లకు.. 2023, 2024లో రూ.9400 కోట్ల వసూలుకు ఆమోదం తెలిపిందన్నారు. జగన్ పాలనలో ఆఖరి ఏడు వినియోగదారులకు తెలియ కుండా యూనిట్‌కు 40 పైసల చొప్పున ట్రూఅప్ చార్జీల భారాన్ని వేశారన్నారు. పీపీఏలను రద్దు చేసి విద్యుత్ వాడకుండానే హైకోర్టు ఆదేశాల మేరకు 8000 కోట్లను చెల్లించాల్సి వచ్చిందని, ఆ భారాన్ని అంతా ప్రజల పైనే వేశారని వివరించారు. ఇలా జగన్ సర్కార్ అన్ని తప్పులు చేసిందన్నారు. విద్యుత్ చార్జీలు మోయలేనంతగా పెంచి, ఇప్పుడు నువ్వు చేసిన తప్పుకు నువ్వే నిరసన కార్యక్రమాలకు దిగటం సిగ్గు చేటు అనిపించటం లేదా జగన్ అని నిలదీశారు. జగన్ అసమర్థత, అవినీతి, వల్లే విద్యుత్ చార్జీలు పెరిగాయన్నారు జగన్ నయవంచన మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నాయక్ పేర్కొన్నారు.

# ఆపదలో అండగా..

# ఆరోగ్యానికి నిండుగా!



- చంద్రబాబు సర్కారు నిధుల విడుదల
- జగన్‌రెడ్డి హయాంలో పిశాచుల స్వైరవిహారం
- అత్యవసర వాహనాలతో అరబిందో వికృత చేష్టలు
- గోల్డెన్ అవర్‌పై నిర్లక్ష్యం... పేదల ప్రాణాలతో చెలగాటం
- శవాలను సైతం వదలని వైసీపీ మాఫియా

అనునిత్యం ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే ఆరోగ్య రంగానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్ల నీరుగారిపోయిన వైద్య రంగాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో బడ్జెట్ కేటాయింపులను బట్టి చూస్తే అర్థవుతుంది. గత బడ్జెట్‌తో పోల్చిచూస్తే 23శాతం అధికంగా 2024-25 బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్యశాఖకు రూ. 18,421 కోట్లు కేటాయించడం ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. జగన్‌రెడ్డి ప్రభుత్వం అరకొర కేటాయింపులతో వైద్య రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్షే అయింది. కానీ కూటమి ప్రభుత్వం "అందరికీ ఆరోగ్యం" లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 2014-19 మధ్య టీడీపీ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కోటి 30 లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందించగా గడిచిన ఐదేళ్లలో జగన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పేరుతో ఉత్తుత్తి హడావుడి చేశారు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు కోట్ల బకాయిలు పెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యం దూరం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలు అందించనున్నది. వైసీపీ హయాంలో నిర్వీర్యమైన 108, 104 సర్వీసులను పేదల చెంతకు మళ్లిస్తోంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి సిద్ధం చేయడం శుభపరిణామం.

స్టెమీ కార్యక్రమం అమలులో భాగంగా సమగ్ర కార్యాచరణకు రూపకల్పన జరిగింది. క్యాన్సర్ నివారణకు చేపడుతున్న ఇంటింటి సర్వే, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడానికి బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయంచడానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. ప్రజారోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను నిధుల కేటాయింపు ద్వారా నిరూపించుకుంది.

## పేదల ప్రాణాలతో జగన్ చెలగాటం

ఐదేళ్ల పాలనలో ముఠా నాయకుడిగా వ్యవహరించిన జగన్‌రెడ్డి తన పైశాచిక వ్యాపారంలో పేదల ప్రాణాలతో చెలగాటమాడాడు. ఆపదలో అక్కరకురాని 108, 104 అత్యవసర వాహనాలు

జగన్ రెడ్డి హయాంలో అంబులెన్స్ వాహనాల నిర్వహణలో మాఫియాలు రాజ్యమేలాయి. పేదలపై జులుం ప్రదర్శించాయి. కొన్ని జిల్లాల్లో వైసీపీ నేతలే సిండికేట్‌గా మారి అంబులెన్స్‌లను నడిపినా చూసీ చూడనట్లు వ్యవహరించడం వైసీపీ ప్రభుత్వ పైశాచిక వైఖరిని వెల్లడిస్తోంది. 2019కి ముందు టీడీపీ హయాంలో 108 అంబులెన్సులను సమర్థవంతంగా నిర్వహించి రోల్ మోడల్‌గా నిలిపారు. 2019లో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక 108 అంబులెన్సుల నిర్వహణను అరబిందో కంపెనీకి కట్టబెట్టి వందల కోట్లు అప్పనంగా దోచిపెట్టాడు. . అంబులెన్సుల నిర్వహణకు ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులు అమాంతంగా రెట్టింపు చేశారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్సుకు నెలకు రూ.1.30లక్షలు చెల్లించగా అరబిందో వచ్చిన తర్వాత పాతవాహనానికి రూ. 2.28లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78లక్షలకు పెంచేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో అందించాల్సిన సేవలు వ్యాపారమయం చేసి దోపిడీకి తెర తీశారు. నియామకాల పేరుతో లక్షల రూపాయలు సిబ్బంది నుంచి దండుకున్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి బాధితులు చెల్లించిన బిల్లుల్లో పర్సెంటేజీలు దండుకున్నారు. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో చంద్రన్న సంచార చికిత్స పేరుతో 104 వాహనాలు పల్లె పల్లెకూ వెళ్లేవి. మొబైల్ వాహనాల ద్వారా బీపీ, షుగర్, ఈసీజీ సహా 9 రకాల పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చేవారు. మారుమూల పల్లెల్లో సైతం వైద్య సేవలందించిన 104 వాహనాలు జగన్ రెడ్డి హాయంలో అరకొర సేవలకే పరిమితమయ్యాయి.ఢమండల కేంద్రంలోని ప్రతి గ్రామానికి 104 వాహనం నెలకు రెండు సార్లు వెళ్ళాలి. కానీ వైసీపీ హయాంలో జగన్ రెడ్డి నిర్లక్ష్యంతో పర్యవేక్షణ లేక నెలకు ఒక్కసారి కూడా వెళ్లని గ్రామాలు ఎన్నో. 108 అంబులెన్సులతో పాటుగా 104 వాహనాలను కూడా అరబిందోకి కట్టబెట్టిన జగన్ రెడ్డి నిర్వహణ ఖర్చు కంటే అదనంగా రూ.175 కోట్లు దోచి పెట్టాడు. ఒక్కో వాహనం నడిపేందుకు డ్రైవర్‌కు 16,000, రోజువారీ ఖర్చులకు 15,000, వైద్యుడికి 60,000, ఇంధనానికి 10,000, మరో 20,000 వరకు ఇతర ఖర్చులు కలిపినా నెలకు 1,20,000 దాటదు. లాభాపేక్షతో సర్వీసులను నడపకూడదన్న స్ఫూర్తికి విరుద్ధంగా అరబిందోపై వల్లమాలిన ప్రేమతో ఒక్కో వాహనానికి నెలకు 1,80,000 చొప్పున బిల్లులు చెల్లించేశాడు. ఇంత దోచేసి సిబ్బందికి మాత్రం జీతాలివ్వకుండా వాళ్ళ పొట్ట కొట్టారు.

## గోల్డెన్ అవర్ పాటించని పైశాచిక ముఠా

## లక్షల మంది ప్రాణాలు తీసిన అరబిందో

ప్రమాదానికి గురైన బాధితుడు గంట లోపు ఆస్పత్రికి చేరితే ప్రాణాలు రక్షించగలిగే సమయాన్ని గోల్డెన్ అవర్‌గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుంది. రెండున్నరేళ్ల కాలంలో 67 శాతం కంటే ఎక్కువ కేసుల్లో, 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో అరబిందో వికృతంగా వ్యవహరించింది. గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యం చేసిందని కాగ్ నివేదికలో అరబిందో, జగన్ రెడ్డికి కలిపి లెక్కలతో సహా చెప్పి రెండు చెంపలు వాయించారు. అంబులెన్సుకు నెలకు రూ. లక్ష అదనంగా తీసుకున్నా అరిగిన టైర్లు, విరిగిన బంపర్లు, ఊడిపోయిన డోర్లతో పరిస్థితి దారణంగా మారినా కనీసం వాటికి మరమ్మతులు చేయించలేదు. నిర్వహణ బాధ్యతను గాలికొదిలేసి చివరకు వాహనాలను మూలన పడేశారు. ఒక్కో అంబులెన్సు వాహనం రోజుకు కనీసం 4 కేసులకు వెళ్లాల్లి. ఈ లెక్కన 150 వాహనాలను నడపక పోవడం వల్ల ఎంతమంది క్షతగాత్రులకు 108 సేవలు దూరమయ్యాయో అర్థం చేసుకోవచ్చు. లక్షల మందిని గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రులకు తరలించడంలో నిర్లక్ష్యం జరిగింది. దీనివల్ల ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసి ఉంటాయో పాపాల భైరవుడు జగన్ రెడ్డికే తెలియాలి. ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే జైలుకు పంపి జీవిత ఖైదు విధిస్తారు. కొన్ని కేసుల్లో మరణశిక్షలు కూడా వేస్తారు. అలాంటిది లక్షల మంది ప్రాణాలు పోవడానికి కారణమైన అరబిందో సంస్థ యజమానులు విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్ రెడ్డి, అల్లుడు రోహిత్, ఈ పాపానికి కర్త, కర్మ అయిన జగన్‌రెడ్డికి ఏ శిక్ష వేయాలి?. కాసుల కక్కుర్తితో ప్రజాధనం దోపిడీ చేసింది కాక అమాయకుల ప్రాణాలు తీసిన వారికి కఠిన శిక్షలు పడాల్సిందే.

## అంబులెన్సు మాఫియాకు చంద్రబాబు చరమగీతం

ఆత్మీయులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను రాబందుల్లా పీక్కు తిన్న అంబులెన్సుల మాఫియాకు బాబు సర్కారు చరమగీతం పాడుతోంది. జగన్ సర్కారు పక్కన పెట్టిన మహా ప్రస్థానం వాహనాలతో పాటు 58 కొత్త వాహనాలను కూటమి సర్కారు అందుబాటులోకి తెచ్చింది. 104, 108 వాహనాలను ఒకే సర్వీస్ ప్రొవైడర్ కిందకు తెస్తూ రూ. 60 కోట్లతో 190 కొత్త 108 అంబులెన్సులను తీసుకువస్తున్నారు. జగన్ రెడ్డి హయాంలో జీతాలందక నానా తిప్పలు పడ్డ 108 సిబ్బందికి అదనంగా రూ. 4000 పెంచి కొత్త జీతాన్ని కానుకగా ఇవ్వనుంది కూటమి ప్రభుత్వం. 104 వాహనాలలో రక్త పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు చేసేందుకు ల్యాబ్ టెక్నీషియన్‌ని నియమిస్తున్నారు. ప్రతి మండలంలోనూ జన ఔషధి స్టోర్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం,. అనారోగ్యాన్ని ముందస్తుగా గుర్తించడం ద్వారా ప్రివెంటివ్ హెల్త్‌కేర్‌పై దృష్టి పెట్టారు. కాన్సర్‌తో సహా ఇతర అనారోగ్యాలను గుర్తించి అందుకు తగిన చికిత్స చేసేందుకు ఇంటింటి సర్వే చేపట్టారు. జీవనశైలి వ్యాధుల సర్వే-3 కింద ప్రతి ఇంటికీ ఏఎన్ఎం, సీహెచ్‌ఓలు వెళ్లి వైద్య,ఆరోగ్య శాఖ రూపొందించిన ప్రశ్నావళి ద్వారా బీపీ, మధుమేహం, కిడ్నీ, టీబీ, కుష్ఠు, కాన్సర్ ఇతర వ్యాధుల వివరాలు సేకరిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో కలిపి 15వేల బృందాలు ఈ సర్వేలో పాల్గొంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 35 లక్షల మందిని పరీక్షించారు.

## విజన్ 2047లో మెరుగైన వైద్యసేవలు

విజన్ 2047 ద్వారా మెరుగైన వైద్యవేవలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం భారీ లక్ష్యాలు పెట్టుకుంది. ప్రస్తుతం 70.6సంవత్సరాలుగా ఉన్న ఆయు ప్రమాణం సగటును 2029 నాటికి 77ఏళ్లు, 2047 నాటికి 85 ఏళ్లకు తీసుకెళ్లాలని భావిస్తోంది. మాత, శిశు, జీవనశైలి, వ్యాధులు, రోడ్డు ప్రమాదాల ద్వారా జరిగే మరణాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలకు ప్రాధాన్యత నివ్వాలని నిర్ణయించారు. విశాఖ, గుంటూరు, కర్నూలు నగరాల్లో ప్రాంతీయ పారా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ, రాష్ట్ర రహదారుల దగ్గర్లోని పీహెచ్‌సీల్లో ట్రామా కేసులపై శిక్షణ పొందిన వారిని అందుబాటులో ఉంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. 2029 నాటికి ప్రాంతీయ, సామాజిక, పీహెచ్‌సీ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ కౌన్సిలర్లను నియమిస్తారు. టెలి-మెంటల్ హెల్త్ సర్వీసెస్ అభివృద్ధి, వృద్ధుల (జిరియాట్రిక్ కేర్) ఆరోగ్య సంరక్షణ మెరుగుకు విశాఖలో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ ఫర్ జిరియాట్రిక్ మెడిసిన్ ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని సికిల్‌సెల్, రక్తహీనత కేసుల గుర్తింపునకు ప్రత్యేక శిబిరాలు, వైద్య సేవల మెరుగుకు విశాఖలో రాష్ట్ర హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేశారు. గర్భిణులు, పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమాల నిర్వహణ చేపట్టారు. లైఫ్-స్టైల్ కోచ్‌లుగా సీహెచ్‌ఓలు, జీవనశైలి వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా వైద్య సేవల మరింత మెరుగుపరిచేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ)ల ఏర్పాటు ఈ విజన్‌లోని ముఖ్యాంశాలు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా కూటమి ప్రభుత్వం వేస్తున్న అడుగులతో నేటి నవ్యాంధ్రప్రదేశ్ రేపటి ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా మారాలని ఆశిద్దాం.

- సౌజన్య బొర్రా
అనలిస్ట్

చైతన్యరథం

# విశాఖ నగర అభివృద్ధి ప్రణాళికలో అక్రమాలు





- విజయసాయిరెడ్డి, అనుచరుల హస్తం
- విచారణ జరిపిస్తే వెలుగులోకి వాస్తవాలు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- వైసీపీ నేతల భూ కబ్జాలపైనే అర్జీలు
- రీసర్వేలో ఒకరి భూమిని మరొకరికి
- కబ్జాకోరులకు అండగా గోరంట్ల మాధవ్
- వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి

మంగళవారం(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ మెట్రోపాలి టన్ రీజియన్ డెవ లప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) బృహత్తర ప్రణాళి కలో అనేక అవకతవకలు జరిగాయని భీమిలికి చెంది న మాదవ రవికుమార్ అనే వ్యక్తి సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. దీని వెనుక విజయసాయిరెడ్డి, ఆయన అనుచరుల హస్తం ఉందని తెలిపాడు. మాస్టర్ ప్లాన్ అమలుపై విచారణ చేపడితే జరిగిన అక్రమాలు బయటపడతాయని, ఇష్టానుసారం గా మాస్టర్‌ప్లాన్‌ను మార్చుకుని వైసీపీ నేతలు దోచుకు న్నారని వివరించారు.మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటే శ్వరరావు,టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

– తమకు అనంతపురంలో ఉన్న ఇంటిని డబుల్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎస్.ఫక్రుద్దీన్ అనే వ్యక్తి ఇబ్బంది పెడుతున్నాడని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం రుట్టక్రిందపల్లి గ్రామానికి చెందిన ఎం.గంగాధర్ ఫిర్యాదు చేశాడు. ప్రస్తుత వైసీపీ నాయకుడు గోరంట్ల మాధవ్ సీఐగా ఉన్నప్పుడు కబ్జా దారులకు అండగా ఉండి తమను ఇబ్బంది పెట్టాడని వివరించారు. దీనిపై కోర్టుకు వెళ్లగా తమకు కోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిందని, అయినా అధికారులు మాత్రం తమకు సహకరించడం లేదని తెలిపారు.

– తమ పక్కా ఆధారాలు ఉన్నా అధికారులు తమ పొలాన్ని నిషేధిత జాబితాలో చేర్చి తొలగించమంటే పట్టించుకోవడం లేదని కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎ.మల్లవరం గ్రామానికి చెందిన యెన్ముల చిట్టమ్మ ఫిర్యాదు చేసింది. తమ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరింది.

– సెర్ఫ్ సంస్థలో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని పలువురు సెర్ఫ్ రిటైర్డ్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు.

– చదుల్ల గ్రామంలో తమ భూమిని దాయాదులు ఆక్రమించుకున్నారని అనంతపు రం నగరానికి చెందిన గోనుగుంట్ల లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశాడు. తమ భూమిని కబ్జా నుంచి విడిపించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

– గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కారణంగా తన భూమి మరొకరి పేరుపైకి మారిందని తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం ఎమ్ఆర్‌పాలెంకు చెందిన ఉండమట్ల శ్రీనివాస్ తెలిపారు. దానిని సరిచేసి తమ పేరుపైకి మార్చాలని కోరారు.

– తన తండ్రి నుంచి తనకు రావాల్సిన భూమిని వైసీపీ నేతలు ఆన్‌లైన్‌లో పేర్లు మార్చి కబ్జా చేశారని విజయనగరానికి చెందిన బంధపు దేముడు ఫిర్యాదు చేశాడు. తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని కబ్జా నుంచి విడిపించాలని వేడుకున్నాడు.





## ఇక వితంతువులకు నేరుగా పెన్షన్లు

- భర్త చనిపోయిన నెల నుంచే అమలు
- స్పౌజ్ కేటగిరీ కింద 5,402 మంది ఎంపిక
- ఆరేడు నెలలకు ఎంపిక చేసే ధోరణికి స్వస్తి
- రెండు,మూడు నెలలకోసారి తీసుకునే సౌకర్యం
- మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి(చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పెన్షన్లలో ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేసిందని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామని చెప్పారు. ఇప్పటికే పెన్షన్లు తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెల లోనే పెన్షన్ ఇచ్చే విధానాన్ని అమలు లోకి తెచ్చామని తెలిపారు. దీన్నే స్పౌజ్ కేటగిరీగా గుర్తిస్తూ పింఛను మంజూరు చేసేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల నవంబరు 1వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ కేటగిరీ కింద ఎప్పటికప్పుడు వితం తువులకు పెన్షన్ మంజూరు చేస్తామని ప్రకటించారని, ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఇస్తున్నామని తెలిపారు. నవంబరు 1 నుంచి డిసెంబరు 15 వరకు కొత్తగా 5,402 మందికి వితంతువు (ఇప్పటికే పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి) కేటగిరీలో పెన్షన్ మంజూరు చేశామన్నారు. వీరికి డిసెంబర్ 31న రూ.4వేల చొప్పున పెన్షన్ పంపిణీ చేయనున్నా మని తెలిపారు. అలాగే గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పెన్షన్ తీసుకోని 50వేల మందికి సైతం బకాయిలతో సహా అందించనున్నామని చెప్పారు. వీరికి రెండు, మూడు నెలల మొత్తాన్ని కలిపి ఒకేసారి డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేస్తామని వివరించారు.

## రైతులపై మానవీయ కోణంలో స్పందించాలి

**ఆత్మహత్యల నివారణకు బ్యాంకర్లు కృషిచేయాలి**

**బ్యాంకు సేవలపై సిబ్బందితో అవగాహన కల్పించాలి**

**వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్**

మంగళగిరి(చైతన్యరథం): బ్యాంకర్లు రైతులపై మానవీయ కోణంలో స్పందించాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ తెలిపారు. వెలగపూడి కార్యాలయం నుంచి సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు, ఉద్యానశాఖ కమిషనర్ శ్రీనివాస్, రాష్ట్ర బ్యాంకర్ల కన్వీనర్ సి.భాస్కరరావు, వ్యవసాయ ఉప సంచాలకురాలు పద్మావతి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్లు, వివిధ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో తరచుగా వస్తున్న తుఫాన్లు, అధిక వర్షాలతో వ్యవసాయం ఆటుపోట్లకు గురవుతున్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులు మనోధైర్యం కోల్పోకుండా భరోసా, మానసిక ధైర్యం కల్పించేలా బ్యాంకర్లు, వ్యవసాయ సిబ్బంది పూర్తిస్థాయి తోడ్పాటు అందించాలని సూచించారు. వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం రైతులు ఎటువంటి ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం సంస్థాగతంగా బ్యాంకులు, సహకార సంఘాల ద్వారా రుణాలు, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీ లేని రుణాలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్న సమాచారాన్ని వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డిల్లీరావు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శక సూత్రాలను అనుసరించి రాష్ట్రస్థాయి బ్యాంకర్ల నుంచి రైతులకు ఎటు వంటి హామీ, పూచీకత్తు లేకుండా రుణాన్ని రూ.1,60,000 నుంచి రూ.2,00,000 వరకు పెంచిన విషయాన్ని, రుణం పొందిన రైతులు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లిం చడం ద్వారా బ్యాంకర్లు రైతులకు అందించే ప్రోత్సహకాలపై వ్యవసాయ సహాయకుల ద్వారా మరింత చైతన్యం కలిగిస్తామని తెలిపారు. అందుకు అనుగుణంగా వివిధ బ్యాంకుల ద్వారా గ్రామస్థాయిలో రుణాలను పొందిన రైతుల వివరాలను వారికి అందించినట్లు చెప్పారు. రాష్ట్ర బ్యాంకర్ల కన్వీనర్ సి.భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు పూర్తిగా మానవీయ కోణంలో సహకారం అందిస్తామని తెలిపారు.

## జగన్ పైశాచిక పాలనలో

# ఉరికొయ్యలపై వేలాడిన రైతన్నలు

**ఆపదలో ఆదుకున్న కూటమి ప్రభుత్వం - అక్కరకొచ్చిన చంద్రబాబు ముందుచూపు - కూటమి బీమా పాలసీతో అన్నదాతల్లో ధీమా**

పీడ కలలాంటి పాలనందించి "వైనాట్ 175" అంటూ ప్రగల్భాలకు పోయి 11 సీట్లతో చెంపదెబ్బలు కొట్టించుకున్నప్పటికీ జగన్ రెడ్డి తీరులో ఏమాత్రం మార్పురాలేదు. తన ఓటమికి ప్రజలే కారణమని నిందిస్తూ తమకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నాడని ఒక్కొక్కరుగా బైబై జగన్ అంటూ పార్టీని వీడుతున్నప్పటికీ జగన్‌రెడ్డి ప్రదర్శిస్తున్న మేకపోతు గాంభీర్యాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. దారుణ ఓటమి తరువాత నానా తిప్పలు పడి సర్వ శక్తులనూ కూడదీసుకుని వీధికెక్కాడు. ప్రజా సమస్యలంటూ రోడ్డు మీదకు వచ్చి కొత్త నాటకాలకు తెరలేపాడు. అయితే ఇప్పటివరకు వైసీపీ చేసిన రెండు ధర్నాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఆరు నెలల కూటమి ప్రభుత్వాన్ని ఎలా పడగొట్టాలా అని సాధన చేసి మరీ జనంలోకి వచ్చాడు. కానీ జగన్‌రెడ్డికి జనం తగిన విధంగా గుణపాఠం చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. మూడు పార్టీలు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయి. ఇదిలావుండగా తన రోత పత్రికను అడ్డంపెట్టుకుని నీచమైన రాతలతో చేసిన తప్పులను కూడా ఒప్పులుగా చూపించడానికి నానా యాగి చేస్తున్నాడు. అందులో భాగంగానే రైతులకు ఉచిత పంటల బీమాను కూటమి ప్రభుత్వం దూరం చేసిందంటూ అంటూ తప్పుడు రాతలు రాయిస్తూ జగన్ రెడ్డి తన వంకర బుద్ధిని చాటుకున్నాడు

### జగన్ వికృత పాలనలో అన్నదాతకు తప్పని ఆత్మహత్యలు

టీడీపీ హయాంలో రైతుల సగటు అప్పు రూ.70వేలు ఉంటే తుగ్లక్ జగన్ హయాంలో అది రూ.2.5లక్షలకు చేరింది. కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాంగంపై కనీస కనికరం లేని కఠినాత్ముడు జగన్‌రెడ్డి. అతగాడు చేసిన పాపాల వల్ల రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉంది. ఇటీవలి నివేదికల ప్రకారం, జగన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో 3,000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. పంట నష్టాలు, అప్పులు, ప్రభుత్వం నుండి మద్దతు లేకపోవడం రైతుల అత్మహత్యకు కారణాలుగా కనిపిస్తున్నాయి. రైతులకు అధునాతన వ్యవసాయ పరికరాలు అందించడంతో పాటు కరువు సీమలో ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం తంగడంచ గ్రామంలో జైన్ ప్రాజెక్ట్‌ను చేపట్టి 632 ఎకరాలను కేటాయించింది. సైకో జగన్ దానిని అడ్డుకుని తన పైశాచిక పాలన గురించి చెప్పకనే చెప్పాడు. జగన్ వికృత చేష్టలకు ఇదొ ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కన్నీళ్లు పెట్టించే కౌలు రైతులు ఆత్మహత్యలు

కౌలు రైతు ఆత్మహత్యల్లో వైసీపీ పాలనలో దేశంలోనే రాష్ట్రం 2 స్థానంలో ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో 2019లో 1918 మంది రైతులు, 2020 లో 889 మంది రైతులు ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇది అధికారిక లెక్కలు మాత్రమే. కానీ దాదాపు 4500 మందికి పై చిలుకు ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయని అంచనా. ఆత్మహత్య చేసుకున్న రైతులకు, కౌలు రైతులకు రూ.7 లక్షలు నష్ట పరిహారం ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకున్న జగన్ రెడ్డి తన హయాంలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో లెక్కలు తీస్తే ఆ బండారం కూడా బయటపడుతుంది.

### పంటల బీమాను అస్తవ్యస్తం చేసిన జగన్

గత వైసీపీ పాలనలో ఉచిత పంటల బీమాను జగన్ రెడ్డి గందరగోళంగా మార్చాడన్నది అక్షర సత్యం. చంద్రబాబు 2018-19 లో 16 లక్షల మంది రైతులకు రూ.1875 కోట్ల పంట నష్టపరిహారం అందించారు. 2023 ఖరీఫ్‌కి జగన్‌రెడ్డి కేవలం 16 మంది రైతులకే పంటల బీమా ప్రీమియం కట్టాడు. ఇదే జగన్ పదే పదే చెప్పే రైతు పక్షపాతం. కేంద్ర వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం 2018-19 లో కట్టిన ప్రీమియం కంటే అధికంగా 172.8 శాతం బీమా సొమ్మును నష్టపరిహారంగా చెల్లించి రైతు పక్షపాతి చంద్రన్న అంటూ రైతులు జై జై నాదాలు పలికారు. దేశంలోనే తొలిస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ను నిలిపిన ఘనత టీడీపీ సర్కారుదే. ఈ విషయాన్ని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి నరేంద్ర సింగ్ తోమర్ స్పష్టం చేశారు.

నాడు చంద్రబాబు ప్రభుత్వం కట్టిన ప్రీమియం సొమ్ముతో పోలిస్తే రైతులకు చెల్లించిన బీమా సొమ్ము 100 శాతం కంటే ఎక్కువగా అంటే 117.05 శాతం సొమ్ము చెల్లించారు. 2017-18 లో మరో రూ.740.02 కోట్లను 7.1 లక్షల మంది రైతులకు, 2018-19 లో అత్యధికంగా రూ.1875 కోట్లను 16.02 లక్షల మంది రైతులకు చెల్లించింది టీడీపీ సర్కార్. ఈ వివరాలన్నీ కేంద్ర వ్యవసాయ శాఖ వార్షిక నివేదిక 2022-23 లోనే ఉన్నాయి.

### సాధారణ బీమా కంపెనీ పేరుతో జగన్ నయవంచన

2016లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రారంభమైనప్పటి నుంచి 2019 వరకు చంద్రబాబు రైతులకు రూ.3,569 కోట్ల బీమా సొమ్ము చెల్లించారు. చెల్లించిన ప్రీమియంతో పోలిస్తే, దేశంలోనే అత్యధిక క్లెయిమ్ సొమ్ము పొందిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తమకు వద్దన్నాడు. తానే స్వయంగా రైతులను ఆదుకుంటానన్నాడు. జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పేరుతో ఒక కంపెనీ పెట్టి ఊడబొడిచేస్తానని ప్రగల్భాలు పలికాడు. కానీ ఐఆర్‌డీఏఐ వెబ్ సైట్లో చూస్తే మన దేశంలో పబ్లిక్ ప్రైవేటు సెక్టార్లలో లైసెన్స్ పొందిన కంపెనీలు 34 ఉన్నాయి. కానీ అందులో జగన్ రెడ్డి చెప్పిన కంపెనీ మాత్రం ఎక్కడా లేదు. అటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి, ఇటు జగన్ రెడ్డి పెడతానన్న కంపెనీ లేక ఏపీ రైతాంగాన్ని రెంటికీ చెడ్డ రేవడిగా చేసి దారుణంగా వంచించాడు. జగన్ రెడ్డి జమానాలో 2023 ఖరీఫ్ సీజన్‌కు గాను కేవలం 16 మంది రైతులకే ప్రీమియం కట్టే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం దిగజారింది. రైతుల పక్షాన నిలిచి వారికి అన్ని విధాలుగా అండగా నిలిచింది చంద్రబాబేనని కేంద్ర ప్రభుత్వ నివేదికలే చెప్పాయి. ఈ పథకం 2016 నుండి 2019 వరకు బాబు హయాంలో అద్భుతంగా అమలయిందన్నది నిప్పులాంటి నిజం.

### ప్రకృతి విపత్తులలో అన్నదాతకు అందని సాయం

గత వైసీపీ పాలనలో పదిసార్లు వివిధ రకాల ప్రకృతి విపత్తులు రాష్ట్రాన్ని ముంచెత్తాయి. దాదాపు 60 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిని రూ.30 వేల కోట్ల నష్టం వాటిల్లింది. 2020లో వచ్చిన నివర్ తుఫాన్ వల్ల 17.3 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 2020 ఆగస్ట్ నుంచి అక్టోబర్ మధ్యలో వచ్చిన వరదలవల్ల 19.8లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం, 2021లో గులాబ్ తుఫాన్ వల్ల, ఇతర వర్షాలతో 3లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగితే రైతులకు దాదాపు రూ.2వేలకోట్ల నష్టం వాటిల్లింది. 2021 నవంబర్లో కురిసిన భారీ వర్షాలతో దాదాపు 13.2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు రూ.3,300 కోట్ల వరకు నష్టపోయారు. మిగ్ జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో 22 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని, సుమారు రూ.10 వేలకోట్ల నష్టం వాటిల్లింది. ఈ విధంగా జగన్ రెడ్డి పాలనలో 60 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, రైతులు రూ.30వేల కోట్లకు పై చిలుకు నష్టం వాటిల్లింది. అయితే అంత మొత్తం నష్టపోయినా రైతులకు జగన్ రెడ్డి ఇన్ పుట్ సబ్సీడీ కింద చెల్లించింది రూ.2వేల కోట్లు మాత్రమే. పంట దెబ్బతిన్న ఏ రైతును అడిగినా జగన్ రెడ్డి మోసాన్ని ఏకరువు పెడతాడు. అంకెల గారడీ చేస్తూ తుగ్లక్ జగన్ అన్నదాతలను నమ్మించి మోసం చేశాడు. వేలాది కోట్ల సాయం చేశానంటూ వందలాది కోట్లతో ప్రకటనలు ఇస్తూ ప్రజలను తప్పుదారి పట్టించాడు. వెయ్యి మంది రైతుల్లో ఒకరిద్దరికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. ఇదీ రైతులపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి. పైగా ఇప్పుడు రైతులపై తనకేదో ప్రేమ పొంగిపొర్లుతోందన్నట్లు తన రోత పత్రికలో తప్పుడు రాతలు రాస్తూ ప్రజలను మళ్లీ మోసగించాలని పడరాని పాట్లు పడుతున్నాడు. ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రానున్న రోజుల్లో కూడా తగిన గుణపాఠం చెబుతారు.



### వరదల్లో నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం పంట వేసిన ప్రతి రైతుకు అంటే పత్తి, వేరు శెనగ, వరి, చెరుకు, తొలి పంటలకు హెక్టారుకు రూ. 25,000 చొప్పున అందించింది. సజ్జలు, మినుములు, పెసలు, మొక్కజొన్న, రాగులు, కందులు, నువ్వులు, సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకు, ఆముదం, జ్యూట్, కొర్రలు, సామలకు రూ.15 వేలు పరిహారం. అలాగే తమలపాకు తోటలకు హెక్టారుకు రూ. 75 వేలు అరటి, పసుపు, కంద, మిరప, జామ, నిమ్మ, మామిడి, కాఫీ, దానిమ్మ, యాపిల్ బేర్, సపోటా, జీడిమామిడి, డ్రాగన్ ఫ్రూట్ తోటలకు హెక్టారుకు రూ.35 వేలు. కూరగాయలు, బొప్పాయి, టమాటా, పువ్వులు, ఉల్లిపాయలు, పుచ్చ తోటలు, నర్సరీలకు హెక్టారుకు రూ.25 వేలు చొప్పున, ఆయిల్ పామ్, కొబ్బరిచెట్లు ఒక్కో దానికి రూ. 1500 చొప్పున కూటమి ప్రభుత్వం నష్టపరిహారం అందించారు. రైతుకు వెన్నుదన్నుగా మేముంటాం అంటూ హామీ ఇచ్చి నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు.

### పంటల బీమా పథకం

రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2016 నుండి 2019 వరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలు చేసింది. ఈ కాలంలో, ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లు పూర్తిస్థాయిలో, సకాలంలో చెల్లిం తర్వాత, దాని స్థానంలో, రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఇది కేవలం ఖరీఫ్ సీజన్‌కు పరిమితం అయ్యింది. రబీ 2018-19 తర్వాత ఏ రబీ సీజన్లోనూ బీమా పరిహారం చెల్లించలేదు. రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలు జరుగుతున్న విధానం, తీరు తెన్నుల సమీక్ష కోసం ప్రభుత్వం ముగ్గురు సభ్యుల క్యాబినెట్ సబ్ -కమిటీ ఏర్పాటయింది. మంత్రుల కమిటీ జూలై 22, 2024న సమావేశమై ఖరీఫ్ 2024కు అప్పటికే అమలులో వున్న ఉచిత పంటల బీమాను కొనసాగించి, రబీ 2024-25 నుండి స్వచ్ఛంద నమోదుకు సిఫార్సు చేశారు. ఈ రబీ నుండి రైతులకు బీమా పథకంలో వారి వారి అవసరాల మేరకు స్వచ్ఛందంగా చేరే వెసులుబాటు కల్పించినట్లు కూటమి ప్రభుత్వం తెలిపింది. మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు మామిడి పంటను రబీ 24-25 నుండి వాతావరణ బీమా పథకం కింద కవరేజ్ చేయడానికి అనుబంధ నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. ఆ మేరకు, ప్రస్తుత రబీ 2024-25 నుండి ఆసక్తి గల రైతులు తక్కువ ప్రీమియంతో బీమా పథకంలో చేరవచ్చు. ఆహార ధాన్యాలు, నూనెగింజల పంటలకు 1.5% , వాణిజ్య, ఉద్యాన పంటలకు 5% ప్రీమియంతో బీమా అందుబాటులో ఉంది. మిగిలిన ప్రీమియం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా చెల్లిస్తాయి. ఒకవేళ ఏదైన పంటకు రైతు చెల్లించవలసిన ప్రీమియం తక్కువగా నిర్ధారించినట్లైతే రైతులు ఆ మేరకు తగ్గిన ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది.

పారదర్శకంగా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు భారత ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వెబ్ ల్యాండ్‌లో భూమి వివరాలను, కౌలుదారులు సమాచారం కలిగిన సీసీఆర్సీ డేటాబేస్, ఆర్వోఎఫ్ఆర్ భూములను రెవిన్యూ శాఖ సహకారంతో కేవలం రెండు నెలల వ్యవధిలో నేషనల్ పోర్టల్ తో అనుసంధానం జరిగిందని పేర్కొంది. ప్రస్తుతం బీమా పథకంలో కవరేజీ కోసం నిర్ణయించిన అతి తక్కువ ప్రీమియం చెల్లించడానికి రైతులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. దాదాపు ఆరున్నర లక్షల దరఖాస్తులు ఇప్పటికే నేషనల్ క్రాప్ ఇన్సూరెన్సు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఆ మేరకు 8.8 లక్షల ఎకరాల విస్తీర్ణం బీమా పరిధిలోనికి తెచ్చారు. బీమా నమోదుకు ఈ నెలాఖరు వరకు రైతులకు అవకాశం కల్పించారు. అయితే బ్యాంకులకు గడువులోగా ప్రీమియం చెల్లించి పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేయడానికి కూటమి ప్రభుత్వం అదనంగా 15 రోజుల వరకు వెసులుబాటు కల్పించింది. బీమా కంపెనీలు, భారత ప్రభుత్వం ద్వారా ప్రత్యేక అనుమతి పొంది జీడి మామిడి పంటకు అదనంగా 7 రోజులు (22-11-2024 వరకు) వారి మినహా మిగిలిన అన్ని పంటలకు 31-12-2024 వరకు ప్రీమియం చెల్లింపు గడువు తేదీలను పొడిగించారు. వరి పంటకు గడువు తేదీ ఈ నెలాఖరుకు ముగుస్తుండగా అదనంగా మరో 15 రోజులు అనుమతించాలని బీమా కంపెనీలను సంప్రదించారు. ఇక బీమా కంపెనీల నిర్ణయం రావలసి ఉంది.

- తోట నిర్మలాజ్యోతి
అనలిస్టు

# బుగ్గనవి మతిలేని మాటలు



- ఐదేళ్లకే మ్యాండేట్ అంటున్నారు, రాష్ట్రాన్ని 30 ఏళ్లకు ఎలా తాకట్టు పెట్టారు
- గతంలో పాలకులు బుగ్గనలా ఆలోచించివుంటే ఈ రోజు ప్రాజెక్టులు ఉండేవా
- చంద్రబాబు నాయుడిది అభివృద్ధి-సంక్షేమం విజన్, వైసీపీది కరప్షన్ - కలెక్షన్ విజన్
- మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి, ఆర్థిక సంక్షోభంలో ముంచేసిన గత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.. సీఎం చంద్రబాబు చెబుతున్న విజన్-2047పై చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతా రాహిత్యమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులో సోమవారం మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ 10 సూత్రాలు, 12మార్గాలు, 2047-విజన్ అవసరం లేదంటున్న బుగ్గన అసలు మతి ఉండే మాట్లాడుతున్నాడా అని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఆయన అంత అనాలోచితంగా మాట్లాడటం శోచనీయమన్నారు. రాష్ట్రంతో పాటు భావితరాల భవిష్యత్తు గురించి బుగ్గన నిర్లక్ష్యంగా మాట్లాడటం దురదృష్టకరం. సీఎం చంద్రబాబు నాయుడే కాదు...ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశానికి విజన్-2047 అవసరం అంటున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు ప్రకటించిన విజన్-2020 హైదరాబాద్‌లో ఇవాళ ఎలాంటి ఫలితాలు ఇచ్చిందో అందరం చూస్తున్నాం. అప్పట్లో సీఎంలు వ్యవహరించిన నాయకులు ఐదేళ్ల ప్రయోజనాలకే పరిమితమైవుంటే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు సాకారమయ్యేవా. బ్రిటీష్ పాలకులు అప్పట్లోనే భవిష్యత్తును ఆలోచించి నెల్లూరు జిల్లాలో సంగం బ్యారేజీ, నెల్లూరు వారధి నిర్మించారు. వైసీపీ నేతల ఆలోచనల కంటే బ్రిటీష్ వారి ముందుచూపే భేష్. తరతరాలకు ఉపయోగపడేలా బ్యారేజీలు, వారధులు, ప్రాజెక్టులు నిర్మిస్తే ఈ రోజు ఆ ఫలితాలు అందరం అనుభవిస్తున్నాం..లక్షలాది ఎకరాల్లో పంటలు పండించుకుంటున్నాం. ప్రజలు మ్యాండేట్ ఇచ్చింది ఐదేళ్లకే అని, అలాంటప్పుడు 15, 20 ఏళ్లకు ప్రణాళికలు ఏ విధంగా రూపొందిస్తున్నారని బుగ్గన ప్రశ్నించడం ఆయన అవివేకానికి నిదర్శనమని సోమిరెడ్డి విమర్శించారు.

### ఐదేళ్లలో 50 ఏళ్లకు సరిపడా దోచుకున్నారు

2019లో ఐదేళ్లకే ప్రజలు వైసీపీని గెలిపిస్తే 2024 వరకే చూసుకోవాల్సింది. కానీ ఒక్కొక్క అప్పు కోసం ప్రజల ఆస్తులు, ప్రభుత్వ సంస్థలు కార్పొరేషన్లే కాక ఏకంగా రాష్ట్రాన్నే 20 ఏళ్లకు, 30 ఏళ్లకు ఎలా తనఖా పెట్టారో ప్రజలకు బుగ్గన సమాధానం చెప్పాలి. సోలార్ విద్యుత్ కోసం సెకీతో 30ఏళ్లకు ఒప్పందం చేసుకున్నారు.. అప్పటికి జగనన్నతో పాటు బుగ్గన కూడా ముత్తాతలవుతారు. ఐదేళ్లకే పరిమితం కాకుండా ఒక్కో ఏడాదికి రూ.3800 కోట్ల చొప్పున ప్రజల నెత్తిన లక్ష కోట్ల భారం ఎందుకు పెట్టారు. అభివృద్ధి విషయంలో చంద్రబాబు నాయుడేమో ఐదేళ్లకు పరిమితం కావాలి..మీరేమో 30 ఏళ్లకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాలి. జగన్.. వాళ్ల నాయన సీఎంగా ఉన్నప్పుడే బెంగళూరులోని యలహంకలో 29 ఎకరాల్లో 1.10 లక్షల చదరపు అడుగుల ప్యాలెస్ కట్టాడు..ఆ భూమి విలువ ఎకరా రూ.100కోట్లు. బెంగళూరుతో పాటు హైదరాబాద్, తాడేపల్లి, పులివెందుల, కడపలో కట్టిన ప్యాలెస్‌లన్నీ ఐదేళ్లే ఉంచుకుని ఆ తర్వాత ప్రజలకు అప్పజెప్పారా. మీరేమో మీ పిల్లలు, మీ మనవళ్లు, మీ ముది మనవళ్ల కోసం వందల కోట్లు అక్రమంగా పోగేసుకోవాలి.. సామాన్య ప్రజల అభివృద్ధి పథకాలకు ఐదేళ్లు చాలా. ఐదేళ్ల పాలనలో మట్టి, ఇసుక, గ్రావెల్, మట్టి, క్వార్జ్‌తో పాటు గనులు, భూములు దేనినీ కూడా వదలకుండా వైసీపీ నేతలు దోచుకున్నారు. వైసీపీ నేతల్లా ఐదేళ్లలో 50 ఏళ్లకు సరిపడా సంపాదించుకోవడం మా నాయకుడి నైజం కాదు. రాష్ట్రంలోని భవిష్యత్ తరాల కోసం ఒక విజన్‌తో ముందుకు సాగుతున్నారని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# చంద్రబాబు సీఎంగా ఉన్నన్నాళ్లు మైనార్టీలకు పండుగే

- ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మొహమ్మద్ నూర్



అమరావతి (చైతన్యరథం): మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మొహమ్మద్ నూర్ అన్నారు. మతసామరస్యాన్ని కాపాడే పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీనే అని ఒక ప్రకటనలో మొహమ్మద్ నూర్ పేర్కొన్నారు. గత ఎన్నికల్లో మైనారిటీలు కూడా పార్టీకి బాసటగా నిలిచారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 164 సీట్లు సాధించడంలో ముస్లింల కృషి చాలా ఉంది. గత వైసీపీ ప్రభుత్వం మైనారిటీలను పట్టించుకోలేదు. మైనారిటీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్మోహన్ రెడ్డి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా మైనార్టీలకు కేటాయించలేదు. అంతేకాక మైనార్టీ నిధులను నవరత్నాల పేరుతో దారి మళ్లించి నవ మోసాలకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం బడ్జెట్లో రూ. 4,376 కోట్లు కేటాయించారు. మైనారిటీ యువత జీవనోపాధి కల్పన కోసం స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు మైనార్టీ ఆర్థిక సహకార సంస్థకు రూ. 173 కోట్లను కేటాయించారు. పీఎం జన వికాస్ కార్యక్రమానికి రూ. 208 కోట్లు మంజూరు చేశారు. ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనం కోసం ప్రభుత్వం ఏటా రూ. 90 కోట్లు ఇవ్వనుంది. ఏప్రిల్ నుంచి ఈ పథకం అమలవుతుంది. గత ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు నిలిపివేసింది. జగన్మోహన్ రెడ్డి తప్పిదాల వల్ల కొన్ని పథకాల అమలులో జాప్యం జరుగుతోంది. అయినా వాటిని అధిగమించి చంద్రబాబు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. అందుకే చంద్రబాబు మరో 15 ఏళ్ల పాటు సీఎంగా ఉండాలని మొహమ్మద్ నూర్ ఆకాంక్షించారు.

# సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డ్


- టీడీపీ వైపు చూస్తున్న యువత
- పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో దూసుకుపోతూ 91.56 లక్షల సభ్యత్వాన్ని పూర్తిచేసి సరికొత్త రికార్డును సృష్టించిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత అక్టోబర్ 26 నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా సోమవారానికి 91.56 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత, ముఖమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యువత ఎక్కువగా తెలుగుదేశం పార్టీవైపు ఆకర్షితులవుతున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లోకి దూసుకుపోతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి బలం కార్యకర్తలేనన్నారు. కార్యకర్తల భవిష్యత్తు కోసం, వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడటం కోసం యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. రాష్ట్ర జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం తీసుకునే పరిస్థితి రావాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షని ఆయన చెప్పారు. కష్టపడి పనిచేసిన వారికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో లక్ష 34 వేల మంది సభ్యత్వ నమోదు చేసుకుని చరిత్ర సృష్టించారన్నారు.

# గిరిజనుల ఉపాధి అవకాశాలను దెబ్బతీసిన ద్రోహి జగన్ రెడ్డి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి ధ్వజం**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గోదావరి జిల్లాల్లో వందలాది మంది గిరిజన యువత ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పరిస్థితి పూర్తిగా సానుకూలంగా మారిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరిప్రసాద్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం బుర్రిలంకలో సోమవారం జరిగిన గిరిజన నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా కొండారెడ్డి పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాడుపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కొండారెడ్డి మాట్లాడుతూ..గత ఐదేళ్లలో సరైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో గిరిజనులు వెనుకబడటానికి ప్రధాన కారణం జగన్ రెడ్డి విధానాలే అని దుయ్యబట్టారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారు. కానీ, గిరిజన ఆడబిడ్డలు ప్రభుత్వం అందించే అద్భుత అవకాశాలను అందుకోవడంలో విఫలమవుతున్నారు. ఆ అవకాశాలన్నింటిలో గిరిజన మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించి అగ్రపదంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కొండారెడ్డి తెలిపారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని, గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపే అనేక సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేయడంతో గిరిజనులు 20 సంవత్సరాలు వెనకబడి పోయారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గిరిజన బతుకుల్లో జరిగిన విధ్వంసాన్ని పూడ్చడానికి చంద్రబాబు నాయుడి ప్రభుత్వం అహర్నిశలు తీవ్రంగా శ్రమిస్తోందన్నారు. గిరిజనుల విద్యా ప్రమాణాలను పెంచడానికి విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కొనియాడారు. గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించే అనేక చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. గిరిజనులకు ఇళ్ల స్థలాల మంజూరు చేయడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇండ్ల స్థలాన్ని మంజూరు విషయంలో ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉంటుందని వివరించారు.

2014-19 మధ్య కాలంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తే.. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని దారిమళ్లించడంతో నిధులు విడుదల కాక, సబ్సిడీ లోన్లు అందక గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలన్నింటిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొండారెడ్డి హామీ ఇవ్వడంతో కార్యక్రమంలో పాల్గొన్న గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా టీడీపీ మహిళా కార్యదర్శి బండి నాగమణి, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గిరిజన సంఘాల నాయకులు మానుపాటి గోవిందు, రాష్ట్ర ఎరుకల సంక్షేమ సంఘం సెక్రటరీ ఎలుబూడి వెంకటేశ్వర్లు, గ్రామ ఎరుకల సంఘం ప్రెసిడెంట్, తూర్పు గోదావరి జిల్లా టీడీపీ ఎస్టీ నాయకులు అన్నవరం మంగర, మానుపాటి వెంకటేశ్వర్లు, బుర్రిలంక పెద్దలు, ఎలుబుడి రామకృష్ణ, సింగం గోవింద్, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, గిలక ముచ్చరయ్య, సింగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి పెద్దపీట వేస్తాం : కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): అన్ని రంగాల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధికి, యువత ఉపాధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారిత సంబంధాలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఐకమత్యంతో గ్రామాలు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతుగా నిలబడాలని కోరారు. మండలంలోని బిళ్లలవలసలో సర్పంచ్ దంపతులు నెట్టి ఏసురత్నం, ముకుంద, మాజీ సర్పంచ్‌లు నెట్టి ఆనందరావు, బుర్లె అనురాధ, మాజీ ఉప సర్పంచ్ కడగల కొండమ్మ, ముగ్గురు వార్డు సభ్యులతో పాటు 250 కుటుంబాలు, బొండపల్లి పంచాయతీలోని గొల్లలపేటకు చెందిన పలుకుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, కండు వాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ నాయకులు విద్యుత్‌చార్జీలు పెరిగాయని నిరసనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండలాధ్యక్షుడు కోరాడ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ బొద్దు రాము సర్పంచ్‌లు సంబారి రాజేష్, కర్రోతు శ్రీనివాసరావు, మీసాల జానకిరావు, ముదునూరు శ్రీనివాస రాజు, పత్తిగుల్ల రాజినాయుడు, సాసుబిల్లి కాశీవిశ్వనాథం, గోపాలరాజు, ముంజేటి పార్వతి పాల్గొన్నారు.



మన్యం (చైతన్యరథం): కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడుతుండడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో ఏజెన్సీ వాసులు వణుకుతున్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు దట్టంగా కమ్మేసింది. దీంతో వాహన చోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా దిగజారుతున్నాయి. ఆదివారం జి.మాడుగులలో 9.3 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, అరకులోయలో 9.4, చింతపల్లిలో 9.9, జీకేవీధిలో 10.4, డుంబ్రిగుడలో 10.5, పాడేరులో 11.0, పెదబయలులో 12.1, అనంతగిరిలో 13.0, ముంచంగిపుట్టులో 13.1, కొయ్యూరులో 14.2 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## కొత్త ఏడాది పుష్పగుచ్ఛాలు తీసుకురావొద్దు



కోటబొమ్మాళి (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులనుద్దేశించి మంత్రి అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. నిమ్మాడ వచ్చేవారంతా పుష్పగుచ్ఛాలు, శాలువలు, పూలదండలు, గజమాలలు తీసుకురావద్దని.. వాటిని అనుమతించరని చెప్పారు. ఆ ఖర్చుతో గ్రామాల్లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, ఇతర తోడ్పాటునందించాలని సూచించారు.

## భూసమస్యలు లేకుండా చూడాలి



సాలూరు (చైతన్యరథం): గ్రామాల్లో భూ సమస్య లేకుండా చేయాలని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. సాలూరులోని తన నివాసంలో ఆమె ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంతో పాటు రెండు జిల్లాల నుంచి భారీ స్థాయిలో ప్రజలు వచ్చి ఆమెకు వినతులు సమర్పించారు. అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యతా ప్రకారం సమస్యలు పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టడానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. వీఆర్వో నుంచి తహసీల్దార్ వరకు గ్రామాల్లో పర్యటించి భూ సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు.

## గంజాయిని కూకటివేళ్లతో పెకలించాలి : రామ్మోహన్




శ్రీకాకుళం (చైతన్యరథం): యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన మహాసంకల్ప దినోత్సవంలో భా గంగా శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్, జిల్లా పోలీసు శాఖ సంయుక్తంగా నిర్వ హించిన 5కే వాక్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత మత్తుకు బానిసలుగా మారి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. గత వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రాష్ట్రంగా మార్చారని, యువతను మత్తులో ముంచి వారి జీవితాలను నాశనం చేశారని విమర్శించారు.

గంజాయిని కూకటివేళ్లతో పెకిలించేందుకు కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ... ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు ఎక్కువగా ఈ అలవాటుకు గురవుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.


అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు సనపల నరసింహమూర్తి, కొంచాడ సోమేశ్వరరావు, వాకముల్లు శ్రీరామ్మూర్తి, వండాన కిరణ్‌కుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్‌రావు, ఎంఆర్‌కే దాస్, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు పాపం ముమ్మాటికి జగన్‌దే



చీపురుపల్లి (చైతన్యరథం): విద్యుత్ చార్జీల పెంపునకు కారణమైన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఏమీ ఎరగనట్లు డ్రామాలాడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు విమర్శించారు. చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుతం విద్యుత్ చార్జీలు పెంచడానికి జగనే కారణమన్నారు. లక్షల కోట్లు అక్రమార్జన కోసం రాష్ట్ర ప్రజ భవిష్యత్‌ను తాకట్టు పెట్టిన జగన్ ప్రజల సంక్షేమం పేరుతో రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమ లుకోసం చంద్రబాబునాయుడు అహర్నిశలు పని చేస్తున్నారన్నారు. కాగా గుర్ల మండలంలోని గోషాడకు చెందిన బాగురోతు సత్యంనాయుడుకు రూ. 1,21,198, చీపురుపల్లి మండలంలోని అలజంగికి చెందిన మీసాల సూరప్పడుకు రూ. 51,531లు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను రామ్‌మల్లిక్‌నాయుడు పంపిణీచేశారు. కార్య క్రమంలో జనసేన ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, మహంతి అప్పలనాయుడు, శనపతి శ్రీనివాసరావు, ఇజరోతు రాంబాబు, దన్నాన సూరపునాయుడు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31వ అర్ధరాత్రి హద్దు మీరితే ఉపేక్షించేది లేదు




పాడేరు (చైతన్యరథం): ఈనెల 31న రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదని పాడేరు డీఎస్పీ కె. ప్రమోద్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద పాడేరులోని లాడ్జిలు, వంజంగి మేఘాల కొండ మార్గంలో ఉన్న అన్ని రిసార్టుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల అనుమతులు పొందాలని పేర్కొన్నారు. లాడ్జిలు, రిసార్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పెద్ద శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదన్నారు. అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు మాత్రమే నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. మహిళలను వేధించడం, మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సీఐ దీనబంధు, ఎస్సై సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యాలయంలోకి దూసుకెళ్లిన మద్యం వాహనం

పీఎంపాలెం: ఎండాడ కూడలిలోని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం ప్రాంగణంలోకి మద్యం తరలించే వాహనం దూసుకెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. దీనిపై ట్రాఫిక్ సీఐ నల్లి సాయి తెలిపిన వివరాల ప్రకారం ఆనందపురంలోని మద్యం నిల్వల కేంద్రం (బెవరేజ్ స్టోరేజ్) నుంచి సాగర్‌నగర్ ప్రాంతంలోని ఓ దుకాణానికి బొలేరో వాహనంలో మద్యం తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఎండాడ కూడలి వద్దకు వచ్చే సరికి వాహనానికి బ్రేకులు పని చేయలేదు. ఆ సమయంలో కూడలిలో రెడ్ సిగ్నల్ పడటంతో వాహనాలు బారులు తీరి ఉన్నాయి. ఈ నేపథ్యంలో పెను ప్రమాదాన్ని ఊహించిన డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి వాహనాన్ని ఏసీపీ కార్యాలయం ప్రాంగణంలోకి మరలించాడు. దీంతో ఇనుప ఫెన్సింగ్, రెండు చెట్లను ఢీకొట్టి వాహనం ఆగిపోయింది ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలవ్వడంతో వారిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మెలకువతో పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన కారణంగా ట్రాఫిక్ నిలిచి పోవడంతో సీఐ పర్యవేక్షణలో క్రమబద్ధీకరించారు.



# ఈనెల 3న కొవ్వూరులో సీఎం చంద్రబాబు పర్యటన



కొవ్వూరు (చైతన్యరథం): సీఎం నారా చంద్రబాబునాయుడు కొవ్వూరులో జనవరి 3వ తేదీన పర్యటించనున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు ఆరికిరేవుల రోడ్‌లో ఉన్న స్పెక్ లేఅవుట్‌లో ముఖ్యమంత్రి సభ, హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాలను ఆదివారం పరిశీలించి మాట్లాడారు. కొవ్వూరు స్పెక్ లేఅవుట్‌లో గృహ ప్రవేశాలకు ముఖ్యమంత్రి వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో స్పెక్ లేఅవుట్‌లో 1100 ప్లాట్లకు సంబంధించి 800 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో బిల్లులు పూర్తిగా అందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పేద లకు పూర్తిగా బిల్లులు చెల్లించి గృహ నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ... జనవరి 3వ తేదీన కొవ్వూరు స్పెక్ లేఅవుట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయిన ఇళ్లకు గృహ ప్రవేశాలు ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణారావు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు నామాన పరమేశ్వరరావు, హౌసింగ్ పీడీ ఎస్. భాస్కర్‌రెడ్డి, ఈఈ చంద్రశేఖర్, డీఈ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చిన్నారికి మెరుగైన వైద్యం అందించిన ఆరిమిల్లి

తణుకు (చైతన్యరథం): ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సకాలంలో స్పందించడంతో తమ చిన్నారికి మెరుగైన వైద్యం అంది, ప్రాణాపాయం నుంచి బయటపడిందని చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. తణుకు మండలం మండపాక గ్రామానికి చెందిన చీలి సురేష్ అనూష దంపతుల కుమార్తె గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. ఆమెకు శస్త్ర చికిత్స చేయించడానికి ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణను సంప్రదించారు. తక్షణమే స్పందించిన ఆయన తనకు మిత్రులైన హైదరాబాద్ స్టార్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, రూ.10లక్షల విలువైన శస్త్ర చికిత్సను ఉచితంగా చేయించారు. ఆదివారం చిన్నారితో పాటు తల్లిదండ్రులు స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ... ఉచితంగా ఆపరేషన్ చేసిన ఆసుపత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రాజమండ్రిలో కలకలం రేపుతున్న రేవ్‌పార్టీ



రాజమండ్రి (చైతన్యరథం): నగరంలో రేవ్‌పార్టీ కలకలం రేపుతోంది. ఈ ఘటనలో దాడి చేసిన పోలీసులు 13 మంది వ్యక్తులు, ఐదుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. కోరుకొండ మండలం, బూరుగుపూడి జంక్షన్ వద్ద నాగ సాయి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రాత్రి రేవ్ పార్టీ జరిగింది. ఫెర్టిలైజర్స్ షాపుల యజమానులు ఈ రేవ్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రేవ్ పార్టీపై దాడి చేశారు. 13 మంది వ్యక్తులు, ఐదుగురు యువతులు, మూడు కార్లు స్వాధీనం చేసుకుని కోరుకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాజమండ్రి నుంచి స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రంగంలోకి దిగడంతో రేవ్ పార్టీ బయటపడింది. గోదావరి జిల్లాలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న రేవ్ పార్టీల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. అయితే ఈ రేవ్ పార్టీలో అందరూ మద్యం సేవించారని, డ్రగ్స్ వాడలేదని రాజమండ్రి స్పెషల్ బ్రాంచ్ పోలీసులు తెలిపారు. రాత్రి అంతా నాగ సాయి ఫంక్షన్ హాల్‌లో పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ పెట్టుకుని, డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి అధికారులకు వచ్చిన సమాచారం మేరకే పోలీసులు రేవ్ పార్టీపై దాది చేశారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# విద్యార్థులు నిరంతరం కృషి చేయాలి



బుట్టాయగూడెం (చైతన్యరథం): విద్యార్థులు మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించుకునేందుకు నిరంతర కృషి చేయాలని ఓఎన్ జీసీ డీజీఎం శ్యామ్‌నాథ్ అన్నారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం కేఆర్ పురం గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఓఎన్ జీసీ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. గిరిజన సంక్షేమశాఖ ఇన్ ఛార్జి డిప్యూటీ డైరెక్టర్ పీవీఎస్ నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షేడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధీర్ కుమార్, నైపుణ్యాభివృద్ధి నిపుణుడు శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న, వెలుగు ఏపీడీ రాజ్ బాబు, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శిరమయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు కెరీర్ పెంపొందించుకునేందుకు ఉపయోగపడే పుస్తకాల కిట్టులు అందజేశారు.

రెవెన్యూ శాఖ పరిధిలో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 13వ తేదీ నుంచి సదస్సులు నిర్వహిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు ఇవి కొనసాగనున్నాయి. ఈ నెల 28వ తేదీ నాటికి 237 గ్రామాల్లో సదస్సులు పూర్తికాగా వివిధ అంశాలపై ప్రజల నుంచి 3,172 అర్జీలు అందాయి. సదస్సులు నిర్వహించే గ్రామాల జాబితాను రెవెన్యూశాఖ ముందుగానే ప్రకటించింది. దీని ప్రకారం ఆయా గ్రామాల్లో ప్రజల సమాచారం అందిస్తున్నారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ శాఖ పరిధిలో సమస్యలున్న వారు ఈ సదస్సులకు హాజరై అధికారులకు అర్జీలు అందజేస్తున్నారు. చిన్న, వెసులుబాటు ఉన్న అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు.

# జగ్గంపేటలో కొనసాగిన వారంతపు అన్నా క్యాంటీన్



జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక కాకినాడ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నేతృత్వంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన గోకవరం మాజీ సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు, వల్లి దేవి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు వారి కుమారుడు గాజింగం సాయి హాజరై పేదలకు ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం మాట్లాడుతూ... గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లో ఐదు రూపాయలకే భోజనం అందించేదని, గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేస్తే మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఉచితంగా భోజనం అందిస్తున్నారని అన్నారు. ఈవారం గా జింగం సత్తిబాబు వల్లిదేవి దంపతుల ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దాడ వెంకన్న దొర, కర్రి శివ, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, దేగల సత్తిబాబు, కంటే ఉదయ భాస్కర్ చౌదరి, సాంబత్తుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల పందేలు మన సంప్రదాయాల్లో భాగమే




రంగంపేట (చైతన్యరథం): ఎడ్ల పందేలు, కోడి పందేలు మన సంప్రదాయాల్లో, గ్రామీణ సంస్కృతిలో భాగమని, ఇవి లేకపోతే నాణ్యమైన పశు పక్ష్యాదుల సంపద అంతరించిపోతుందని, చట్టాన్ని అతిక్రమించకుండా ఇలాంటి పందేలను ఆదరించి పోషించుకోవాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామం వద్ద గన్ని సత్యనారాయణమూర్తి స్మారక 6వ వార్షిక రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పరుగు పోటీలను ఆదివారం నిర్వహించారు. పందేలను రఘురామ తిలకించి సీనియర్ విభాగంలో విజేతలైన రైతులకు బహుమతి ప్రదానం చేశారు. తండ్రి పేరిట ఈ పోటీలను ఏటా నిర్వహిస్తున్న జీఎస్ఎల్ సంస్థల చైర్మన్ గన్ని భాస్కరరావును ప్రశంసించారు. కాగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ పోటీలను ప్రారంభించారు. పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించడం విశేషమన్నారు. మాజీ హెూం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ కోడి పందేలు, ఎడ్ల పందేలు లేని తెలుగు సంప్రదాయాన్ని ఊహించలేమన్నారు. జూనియర్ విభాగంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గన్నిభాస్కరరావు తెలుగు సంప్రదాయాన్ని పటిష్టం చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశ్‌రావు,జక్కంపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ముప్పిడి

కొవ్వూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉందని, వారికి భరోసా ఇచ్చేలా పాలన సాగుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడి మండలంలోని పోచవరం, పెద్దేశం, తాడిపూడి, బల్లిపాడు వేగేశ గ్రామాల్లోని ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం సాయంత్రం అందజేశారు. ఆయా గ్రామాల్లో వీరికి 146420 చెక్కులను ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని, ఆదాయ లేనిప్పటికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దమనస్సుతో సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నారని ఇది పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



తాడేపల్లి (చైతన్యరథం): పూరి గుడిసెలో ఉన్న ఓ కుటుంబాన్ని చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. డాబా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మాట ఇచ్చి ఆరు నెలలు తిరక్కుండానే ఆ కుటుంబాన్ని డాబా ఇంటికి యజమానులను చేశారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాకలో ఈ ఏడాది జులై ఒకటో తేదీన చంద్రబాబు ప్రారంభించారు. ఈ క్రమంలో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్, సీతమ్మ దంపతుల ఇంటికి వెళ్లి పింఛను అందించారు. వారు గుడిసెలో నివాసం ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకుని సీఎం చలించిపోయారు. డాబా కట్టించి ఇస్తానని హామీ ఇచ్చి మంజూరు పత్రాన్నీ అందజేశారు. తాజాగా ప్రభుత్వం డాబా నిర్మించి ఇవ్వడంతో జనవరి మొదటి వారంలో దిగేందుకు గృహప్రవేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాములు కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు రుణపడి ఉంటామని తెలిపింది.

## మాస్టర్స్ అథ్లెటిక్స్ విజేత జ్యోతిరెడ్డికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అభినందనలు



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నందు 44వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామానికి చెందిన కురుగుంట్ల జ్యోతిరెడ్డి రన్నింగ్ కాంపీటిషన్ 100 మీటర్స్, 200 మీటర్స్, 5కీ.మీ వాకింగ్‌లో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకుని, ఫిబ్రవరి నెలలో రాజస్థాన్లో జరగనున్న నేషనల్ మీట్‌కు సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను విజేత జ్యోతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యోతిరెడ్డిని శాసనసభ్యులు తాతయ్య అభినందించి, సర్టిఫికెట్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచర్ల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



గుంటూరు (చైతన్యరథం): ప్రముఖ పారిశ్రామికవేత్త, సత్యసాయి ట్రస్ట్ అధ్యక్షులు కోవెలమూడి నారాయణరావు దశదినకర్మ సందర్భంగా సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కంచర్ల కిరణ్మయి ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట రెండవ లైన్‌లోని శ్రీ షిరిడిసాయి దీన జనసేవాసమితి ప్రాంగణంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ జోన్ 5 ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) తండ్రి కోవెలమూడి నారాయణరావు దశదినకర్మ సందర్భంగా కంచర్ల కిరణ్మయి చేతుల మీదుగా విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనాధలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ భౌతికంగా నారాయణరావు పరమపదించినప్పటికీ ఆయన అందించిన సేవల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. సత్యసాయి ట్రస్ట్ గ్రూపు అభివృద్ధికి నారాయణరావు సేవలు మరువలేనివన్నారు. నారాయణరావు స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. కంచర్ల కిరణ్మయి మాట్లాడుతూ... విభిన్న ప్రతిభావంతులకు సేవలందించడం సామాజిక బాధ్యత అన్నారు. అనంతరం కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలుసేవ కార్యక్రమాలు నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ సరికొత్త రికార్డు





వినుకొండ (చైతన్యరథం): సంక్షేమ పింఛన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే కొత్త చరిత్ర సృష్టించిందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ మ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఒకేరోజు 65 లక్షలమందికి ఉదయం 6 గంటలకే తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నారన్నారని, ఒకటో తేదీ సెలవు వస్తే ముందురోజే పంచుతున్నారని దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. మాయమాటలు చెప్పి గతంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ అయిదేళ్లలో ప్రజలకు రూ.1000 పెంచితే ఒక్క సంతకంతో పింఛన్లు రూ.4000 చేసిన ఘనత చంద్రబాబుది అని కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని తెలిపారు. ఇలా ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నిలబెట్టుకుంటున్నారని, మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసిన 48 గంటల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని తెలిపారు. ఈపూరు మండలం ముప్పాళ్లలో సూరే సీతమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన రతన్ టాటా జయంతి వేడుకల్లో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, 100 మంది పేద విద్యార్థులకు దుస్తులు, 11 మంది మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రతన్ టాటా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ... అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సూరే సీతమ్మ ఛారిటబుల్ ట్రస్టును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. అలానే అర్హులైన వారు కొత్త ఏడాదిలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం , రైతు సంక్షేమ ప్రభుత్వం ఉందని, అందులో భాగంగానే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాదు 24-48 గంటల్లోగా రైతులకు నగదు జమ చేస్తున్నామని తెలిపారు.

## ఆటోనగర్‌లోకి ప్రత్యామ్నాయ మార్గాలు : ఎంపి కేశినేని శివనాథ్

- లారీ, మెకానిక్, ఐలా అసోసియేషన్స్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమావేశం
- తాత్కాలిక రహదారుల ఏర్పాటుకి ఆదేశించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం): ఆటోనగర్‌లోకి లారీ రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని, రెండు మూడు నెలల్లో పలు మార్గాల్లో లారీలు ప్రవేశించే విధంగా రహదారులు సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు మొదలైనట్లు ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఆటోనగర్ నుంచి లారీలు వెళ్లే సమయంలో అటు లారీఓనర్స్, ఇటు ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లారీ, మెకానిక్, ఐలా అసోసియేషన్స్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. లారీలు ఆటోనగర్ నుంచి బయటికి రాకుండా ఉదయం, సాయంత్రం విధించిన సమయాలు సడలించాలని అసోసియేషన్ నాయకులు, ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ట్రాఫిక్ ఎ.డి.సి.పి ప్రసన్నకుమార్‌తో మాట్లాడి కొంత సడలింపు ఇప్పించారు. అలాగే ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా ఆటోనగర్‌లోని బల్లెం వారి వీధి నుంచి శక్తి కళ్యాణమండపం వైపు వెళ్లే రహదారిలో గుంతలు పూడ్చి...అందుబాటులో తీసుకువస్తే కొంత లారీల రాకపోకలకు వెసులు బాటు కల్పించినట్లు వుంటుందని ఎంపి కేశినేని శివనాథ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఆ రోడ్డు నిర్మాణానికి శాంక్షన్ జరిగిందంటూ...ఆ కాంట్రాక్టర్‌కి ఫోన్ చేసి ముందుగా గుంతలు పూడ్చాలని ఆదేశించారు. నగరంలో మహానాడు జంక్షన్ నుంచి నిడమానురు వరకు ఫ్లైఓవర్ పనులు, తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు మొదలైనా ఆటోనగర్‌లోకి లారీ రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ రామారావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగ మోతు రాజా, సెక్రటరీ అల్లాడ వీర వెంకట సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ రావి శరత్ బాబు, వైస్ ప్రెసిడెంట్ కాజా సత్య వెంకట చలపతిరావు, టెలర్స్ అసోసియేషన్ సెక్రటరీ సురుపునేని సురేష్, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖర రావు, ఆటో మొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ (ఎ.టి.ఎ) మాజీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు లతోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- 2025 నూతన సంవత్సర డైరీను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము
- క్రీడల అభ్యున్నతికి స్టేడియం కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం



గుడివాడ (చైతన్యరథం): అన్న ఎన్టీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా... ఎన్టీఆర్ స్టేడియం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్టేడియం కమిటీ వైస్‌చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఇతర సభ్యులతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర డైరీను.. స్టేడియం కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం ఆవిష్కరించారు. డైరీలో రూపొందించిన స్పోర్ట్స్ క్యాలెండర్ వివరాలను.. వైస్ చైర్మన్ యలవర్తి ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చేలా స్పోర్ట్స్ క్యాలెండర్‌లో మార్పులు చేస్తామని.. ఎమ్మెల్యే రాము సహకారంతో రానున్న రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించే చర్యలు తీసుకుంటున్నట్లు కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలియచేశారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారు జాతీయ స్థాయిలో సత్తా చాటేలా ఎన్టీఆర్ స్టేడియం చేస్తున్న కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే రాము కొనియాడారు. అన్న ఎన్టీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించేలా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేసే అన్ని కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ పరిసర ప్రాంతాల్లోని క్రీడాకారులు స్టేడియం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సభ్యులు వల్లభనేని ప్రసాద్, దోప్పలపూడి రవి, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, స్టేడియంఉద్యోగులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల కోరలు పీకేస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(చైతన్యరథం): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన పలు రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామం, తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరం గ్రామం, కొనకనమిట్ల మండలంలోని మర్రిపాలెం గ్రామాల్లోని రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో వైసీపీ నాయకులు పలు గ్రామాలలో పట్టణంలో విచ్చలవిడిగా భూ ఆక్రమణలు జరిగాయన్నారు, ఈ భూ కబ్జాదారులను అణిచివేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం కఠినమైన ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టంతో భూ కబ్జాదారులను కఠినంగా అణిచివేస్తామని అన్నారు. చివరకు వైసీపీ నాయకులు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి భూములు కూడా ఆక్రమించారని వాటిని కూడా త్వరలోనే స్వాధీనం చేసుకొని దేవస్థానానికి అప్పగిస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలలో కొన్ని అదే రోజు పరిష్కారం చేస్తామన్నారు. మిగతా అర్జీలకు 45 రోజులలో పరిష్కారం చూపుతారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పది సార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు, దాదాపు 1,29 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారని దొంగే దొంగ అన్నట్లుగా ఇప్పుడు ధర్నాలు చేయడం వైసిపి నాయకులను ప్రశ్నించారు. వచ్చే రెండు సంవత్సరములలో తమ ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తామని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా త్వరలోనే సహకారం అవుతుందని తద్వారా మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న రైతుల పొలాలకు మంచి ధర వస్తుందని అన్నారు. అబద్ధాలు ఆడడం, స్కాములు ద్వారా ప్రజలను దోచుకోవడం వైసీపీ నాయకుల వంతని, అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా తెలుగుదేశం ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఇప్పటికైనా ఏది మంచి పాలనో గుర్తు ఎరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ



## ◆చెంగాళమ్మ సన్నిధిలో నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, (చైతన్యరథం): పట్టణ పరిధిలోని కాళంగి నది ఒడ్డున వెలసివున్న శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవి అమ్మవారి క్యాలెండర్లను సోమవారం ఆలయ అతిథిగృహంలో స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా ఆవిష్కరించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జినెలవల సుబ్రమణ్యం, శాసనమండలి మాజీ సభ్యుడు వాకాటి నారాయణరెడ్డి, గూడూరు నియోజకవర్గ శాసనసభ్యుడు సునీల్ కుమార్, శ్రీ పెనుశిల దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ తానంకి నానాజీ, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు 786 రఫీ, సూళ్లూరుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, బొమ్మన పళని, కిషోర్, దార్ల రాజేంద్ర, రాయపాటి రాజేంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి దేవస్థానంకు సంబంధించిన వేదపండితుల ఆధ్వర్యంలో ఆశీర్వచనలను పొంది పార్టీ నాయకుల సమక్షంలో క్యాలెండర్లను పంపిణీ చేశారు.

### సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 108 ఉద్యోగులకు 4000 జీతం పెంచింది. 108 అంబులెన్సులు నూతనంగా 190 వాహనాలు మంజూరు చేసి, ప్రతి మండలానికి జన ఔషధ కేంద్రం ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు..

# గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

## ◆టీడీపీ నేత కోటంరెడ్డి

## ◆సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



(చైతన్యరథం): ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామం జంక్షన్ వద్ద 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులకు 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టారు. దీనికి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు ఇవ్వక గ్రామాల అభివృద్ధి నిర్వీర్యం చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత 6 నెలల్లో 50 కోట్ల రూపాయల నిధులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పనులు కొనసాగుతున్నాయి. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం రూరల్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందుకూరు రవణమ్మ, ఉపసర్పంచ్ మలినేని వేణు నాయుడు, జి వెంకటేశ్వర్లు నాయుడు, ఎంపీటీసీ సాదినేని హనుమాయమ్మ, జడ్పీటీసీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్షు, ఆమంచర్ల నీటిసంఘం చైర్మన్ నెట్టెం చిరంజీవి నాయుడు, టీడీపీ నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, అశోక్, వేమినేని మురళి నాయుడు, నంబూరు వెంకట రమణమ్మ, రఘురామయ్య, రాజా రావు, భాస్కర్ రావు,మనవరపు సురేష్, బీజేపీ పముజుల నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల నామ సంవత్సరంగా 2025



## ◆బీసీలను అత్యున్నత పదవులు నియమించడం ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యం

## ◆జగన్ ప్రభుత్వంలో బీసీలపై దాడులు, అణిచివేత

## ◆సీఎస్‌గా విజయానంద్ నియామకం సంచలనం

పూతలపట్టు, (చైతన్యరథం): 2025 సంవత్సరం బీసీల నామ సంవత్సరంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఎందుకంటే భారతదేశ, రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానందిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఒక సంచలనమని బీసీ నాయకులు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో బీసీలను అణిచివేసి బీసీలపైన దాడులు చేసి, బీసీలపైన ఉక్కు పాదం మోపితే, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలకు ప్రభుత్వ పదవుల్లో పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించారన్నారు. రాష్ట్ర డిజిపిగా బీసీ సామాజిక వర్గం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర, శాసనసభ స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు లాంటి సీనియర్ బీసీ నాయకులను నియమించి బీసీలను అత్యున్నత గౌరవం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో కూడా బీసీలకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుంది. చీఫ్ సెక్రటరీగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీలలో పండుగ వాతావరణం నెలకొంది. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి సీనియారిటీని గౌరవించకుండా ,అధికార దర్పంతో తన సొంత సామాజిక వర్గాని వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు! బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ! అని మరొకసారి చంద్రబాబు నాయుడు నిరూపించారన్నారు. అందుకనే 2025 సంవత్సరాన్ని, బీసీల నామ సంవత్సరంగా ప్రకటించారు. కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, జిల్లా వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, టిడిపి నాయకులు బాలకృష్ణ నాయుడు, టిడిపి నాయకులు సురేష్, కరుణాకర్, శ్రీరాముల నాయుడు, శరవణ, గోవిందరాజులు, సురేష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు .

# చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేశా:సోమిరెడ్డి



పొదలకూరు, (చైతన్యరథం): చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేశానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు, సోమవారం పొదలకూరులో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ప్రారంభిస్తామన్నారు. వైసీపీ పాలనలో కక్షసాధింపులు, భూఆక్రమణలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. మాజీ మంత్రి కాకాణి పాపాలకు అధికారులు బలైపోయారన్నారు. తాను చెప్పినా అడ్డంగా ఏ పని చేయొద్దని అధికారులకు సూచించారు. చట్టప్రకారమే పనిచేయాలన్నారు. అనంతరం పొదలకూరు మండలం వావింటపర్తి రెవెన్యూ సదస్సులోమాట్లాడుతూ టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును సీఎం చంద్రబాబు నాయుడు రద్దు చేశారన్నారు. పేదలకు ఉపయోగపడాల్సిన ఫ్రీ హోల్డ్ ను వైసీపీ నాయకులు ఆదాయ వనరుగా మార్చుకున్నారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా దుర్మార్గాలు జరిగాయన్నారు, పొదలకూరు మండలంలో లెక్కకు మించి పాపాలు జరిగాయన్నారు. సూరాయపాళెంలో 36 ఎకరాల మేత పోరంబోకు భూములను ఆక్రమించారన్నారు. మరుపూరులో 60 ఎకరాలకు సంబంధించి ఆదాయపు పన్ను కట్టే కోటీశ్వరులతో పట్టాలు సృష్టించారని ధ్వజమెత్తారు. కాకాణి ప్రోద్బలంతో చేసిన తప్పులకు ఇద్దరు తహసీల్దార్లు బలైపోయారన్నారు. ఎస్సైలు కరిముల్లా, శివకష్ణారెడ్డిది అదే పరిస్థితి అన్నారు. తాను చెప్పినా సరే అధికారులు పరిధి దాటొద్దన్నారు, చట్టప్రకారం పనిచేయాలన్నారు. పేదలకు న్యాయం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఏ ఊరికి వెళ్లినా రీసర్వేలో జరిగిన తప్పులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని తీర్చేందుకే మా ప్రభుత్వం ఊరూరా సదస్సులు నిర్వహిస్తోందన్నారు. ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేసి తప్పనిసరిగా పరిష్కరించేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందన్నారు.

పొదలకూరు మండల ప్రజలు ప్రతి ఎన్నికల్లోనూ నన్ను ఓడించారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా మండలంలో 55 ఓట్లు తక్కువ వచ్చాయన్నారు. ఓట్లు వేయలేదని ఏ రోజూ పొదలకూరు అభివృద్ధిని విస్మరించలేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చేసినట్లు కక్షసాధింపులకు పాల్పడి అమాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపలేదన్నారు. పాతికేళ్ల కల కండలేరు ఎడమకాలువ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సాకారం చేసి 25 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్నానన్నారు. దక్షిణ కాలువపై సైఫన్ నిర్మించిన పొదలకూరు మండలానికి సోమశిల జలాలు తీసుకొచ్చానన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు పొదలకూరుకు మెగా వాటర్ ప్లాంటు తెస్తే కాకాణి రెండో సారి గెలవగానే దానిని బీడు పెట్టాడన్నారు. పొదలకూరు ప్రజల కోసం గతంలో రూ.3.82 కోట్లతో ఆస్పత్రి నిర్మించానన్నారు. ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం త్వరలోనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా డయాలసిస్ సెంటరును ప్రారంభించుకోబోతున్నామన్నారు.

# ఉద్యోగులపై దాడులు సహించం.. తాట తీస్తాం

◆లాయర్ పట్టాతో పాటు రౌడీయిజంలో పట్టా ఏమన్నా పొందారా..?

◆పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆగ్రహం

◆వైసీపీ మూకల దాడిలో గాయపడ్డ ఎంపీడీవో జవహర్‌బాబుకు పరామర్శ





కడప (చైతన్యరథం): ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరు దాడి చేసినా సహించమని, ఎంతటివారినైనా తాట తీస్తామని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. లాయర్ పట్టాతో పాటు రౌడీయిజంలో పట్టా ఏమన్నా పొందారా..? అని మండిపడ్డారు. గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతిలో దాడికి గురై కడపలోని రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జవహర్ బాబును సోమవారం పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ సర్పంచ్‌ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ నాయకులతో కలసి పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయమని ప్రభుత్వాన్ని కోరతామని రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు.

అనంతరం రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎంపీడీవోలు అంటే పంచాయతీరాజ్ ఛాంబర్‌లో ఒక భాగమని అందువల్లే ఎంపీడీవోపై జరిగిన దాడిని మొత్తం పంచాయతీరాజ్ వ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ అధికారిపై కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలియజేశారు.

దాడి చేసిన నిందితుడు సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా బద్వేల్‌లో లాయర్లు చేసిన నిరసనకు సమాధానంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ లాయర్ పట్టాతో పాటు రౌడీయిజం పట్టా ఏమైనా పొందారా, మీరు లాయర్లైతే ఎవరినైనా కొడతారా.. అటువంటి వారిని మందలించేది పోయి మద్దతుగా నిలుస్తారా అని సూటిగా ప్రశ్నించారు.

ఇటీవల మండల పరిషత్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్‌లు, నగర మేయర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఉప సర్పంచ్‌ల అవిశ్వాసతీర్మాన పదవీకాలాన్ని రెండు సంవత్సరాలకు కుదించమని కేబినెట్లో ప్రతిపాదనలు పెట్టిన మంత్రులను నిలువరించి ఆ ప్రతిపాదనను తిరస్కరించి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఒక గౌరవాన్ని, విలువను కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దయాదాక్షిణ్యాలతోనే మీ పదవులు నిలిచాయన్న సంగతి గుర్తుంచుకోండి అని వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులను రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

### మీ జగన్ నిధులేమీ ఇవ్వలేదు..

గత ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటిసిలకు గాని ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లించారని మండిపడ్డారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆరు నెలల వ్యవధిలోనే 6500 కోట్ల రూపాయలు గ్రామాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని గుర్తించుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి , జల్లు కొండయ్య, సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శులు భూమా గోపాల్‌రెడ్డి, పార్థసారధి రెడ్డి, యనమల సుధాకర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ ఛాంబం, సర్పంచుల సంఘం నాయకులు చింత కిరణ్ యాదవ్, కుప్పాల సుబ్బయ్య, సంగటి గంగిరెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ రెడ్డి, నాగార్జున ఆచారి, రామాంజనేయరెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.






# మత్స్యకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

◆ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టీకరణ

శింగనమల (చైతన్యరథం): మత్స్యకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ తెలిపారు. గార్లదిన్నె మండలం,పెనకచెర్ల మిడ్ పెన్నార్ డ్యాంలోకి సోమవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పీఎంఎంఎస్‌వై పథకం కింద చేప పిల్లలను వదిలారు. అనంతరం ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ గతంలో 8 లక్షలు చేప పిల్లలను వదిలితే, కేంద్ర ప్రభుత్వ సహాయంతో కూటమి ప్రభుత్వం తరపున 12 లక్షల చేప పిల్లలనును డ్యాం నీటిలోకి వదిలి 350 మత్స్యకారుల కుటుంబీకుల జీవనోపాధికి అండగా నిలిచామన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల వృత్తి పట్ల నిర్లక్ష్యం చేసిందని, చేపలు పట్టే వలలు, చిన్న పడవలు, ఇతర పరికరాలను రాయితీ కింద వైసీపీ ప్రభుత్వం అందజేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం జాలర్లను ఆదుకుంటుందని, గత టీడీపీ హయాంలో మత్స్యకారులకు ఆదరణ పథకం కింద పరికరాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు.

మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. గత టీడీపీ హయాంలో ఇదే డ్యామ్ వద్ద పర్యాటక కేంద్రంగా ఉండేదని ప్రజలకు బోటింగ్, గెస్ట్ హౌస్ తదితర వినోద కార్యక్రమాలు అందుబాటులో ఉండేవని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు అవి ఏవీ ఇక్కడ కనిపించలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వ సహకారంతో తిరిగి వాటిని త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.





# రహదారులే గ్రామీణాభివృద్ధికి చిహ్నాలు

◆ఏళ్ల నరకయాత్ర నుండి విముక్తి

◆చంద్రన్న పాలనలో అభివృద్ధి పరుగులు

◆రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): రహదారులు గ్రామీణ అభివృద్ధికి చిహ్నాలని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులను మంత్రి సోమవారం పరిశీలించారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం నాగులూరు గ్రామంలో చెరువు కట్ట వద్ద నుండి చెన్నాపురం క్రాస్ రోడ్ వరకు 75 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను మంత్రి సవిత పరిశీలించారు. రొద్దం మండలం నల్లూరు గ్రామం నుండి దండేపల్లి క్రాస్ వరకు 1 కోటి 18 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే బీటీ రోడ్‌ను పరిశీలించారు.

అదేవిధంగా రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు 75 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

◆అధికారులకు ఎమ్మెల్యే పుట్టా ఆదేశం

ఖాజీపేట (చైతన్యరథం): సచివాలయానికి వచ్చిన ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని అధికారులను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశించారు. కడప జిల్లా ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ సచివాలయాన్ని సోమవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో ఎంట్రీ చెయ్యకుండా పని వేళలలో బయటకు వెళ్లే వారిని ఎమ్మెల్యే గమనించి వారికి డ్యూటీ టైంలో సక్రమంగా తమకు ఇచ్చిన బాధ్యతలు నిర్వర్తించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సుబ్బయ్య, పుట్టె రాము యాదవ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

◆ జనవరి 13వ తేదీ నుంచి ప్రారంభం

ప్రయాగ్‌రాజ్: యూపీ ప్రభుత్వం మహాకుంభ మేళాకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ నుంచి మహాకుంభ మేళా జరగనున్నది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో మొత్తం 45 రోజులపాటు జరిగే కుంభమేళాకు దేశ విదేశాల నుంచి 40 కోట్ల మంది పర్యాటకులు తరలి రానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు.

ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ దీనిని వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేషం, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హో పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది.

ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాట్లు_చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది పారిశుధ్య కార్మికులు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు.

సులభ స్నానాల కోసం తొమ్మిది పేవ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్



రోడ్లు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది. సుమారు 3200 ఎకరాల నదీ స్థలం ఆక్రమణకు గురైంది. కానీ ఆ స్థలాన్ని తిరిగి చేజిక్కించుకున్న ప్రభుత్వం దాదాపు 4 వేల హెక్టార్లలో ఏర్పాట్లు చేస్తున్నది. ఆర్థిక లావాదేవీలు సజావుగా సాగేందుకు అనేక ప్రాంతాల్లో బ్యాంకులు, ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నారు.

హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 125 అంబులెన్సులు అందుబాటులో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

త్రివేణి సంగమం ప్రాంతంలో తొలిసారి నీళ్లలో 100 మీటర్ల లోతులోకి వెళ్లే సామర్థ్యమున్న డ్రోన్లను ఉపయోగించనున్నారు. మొత్తంగా 92 రోడ్లను బాగు చేస్తున్నారు. నీటిపై తేలియాడే 30 పాంటూన్ వంతెనలను నిర్మించారు. కళాగ్రామంలో... భారతీయ సంస్కృతి, వైవిధ్యతను వివిధ భాషల్లో వివరించేలా, భక్తులకు దారి చూపేలా 800 బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రవేశ ద్వారాల వద్ద ముఖగుర్తింపుతో కూడిన తనిఖీ ఉంటుంది. 2,700 కెమెరాలతో నిరంతర నిఘా కొనసాగుతుందని సాంస్కృతిక శాఖ వివరించింది.

## కుంభమేళా ఆసుపత్రిలో తొలి ప్రసవం!

◆ చిన్నారికి 'మహాకుంభ్‌'గా నామకరణం

ప్రయాగరాజ్: మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కుంభమేళాకు వచ్చిన భక్తుల కోసం అన్ని సౌకర్యాలతో ఓ తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. కుంభమేళాకు ముందే ఈ ఆసుపత్రిలో వైద్యులు తొలి ప్రసవం చేశారు.

గంగా నది ఒడ్డున డేరా నగరంలో నివసించే సోనమ్ (20) అనే మహిళకు ఆదివారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ప్రయాగ్‌రాజ్‌లోని తాత్కాలిక ఆస్పత్రిలో చేర్చారు. అనంతరం ఆమెకు మగ బిడ్డ పుట్టాడని.. కుంభమేళా జరిగేచోట పుట్టినందుకు చిన్నారికి 'మహాకుంభ్‌'గా నామకరణం చేశారని వైద్యులు పేర్కొన్నారు. అయితే బాలుడిని 'వేద్' అని పేరు పెట్టమని తాము సూచించామన్నారు.





## సీఆర్‌పీఎఫ్ నూతన డీజీగా వితుల్ కుమార్

న్యూఢిల్లీ: సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి వితుల్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం సీఆర్‌పీఎఫ్ డీజీగా పనిచేస్తున్న అనీష్ దయాల్ సింగ్ మంగళవారం పదవీ విరమణ చేయనుండటంతో.. ఆయన స్థానంలో వితుల్ కుమార్‌ను నూతన డీజీగా నియమించారు.

వితుల్ కుమార్ 1993 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన సీఆర్‌పీఎఫ్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. 1988 బ్యాచ్ మణిపూర్ క్యాడర్ ఐపీఎస్ అధికారి అయిన అనీష్ దయాల్ సింగ్‌ను 2024 డిసెంబర్ 31 వరకు సీఆర్‌పీఎఫ్ డీజీగా నియమించారు. మంగళవారంతో ఆయన పదవీకాలం ముగియనుండటంతో కొత్త డీజీని నియమించారు.

## మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలి

◆ తమిళనాడు గవర్నర్‌కు నటుడు విజయ్ విజ్ఞప్తి


చెన్నై: తమిళనాడులో శాంతి భద్రతలు క్షీణించాయని, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని టీవీకే పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ అన్నారు. అయితే రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించిన నేపథ్యంలో పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించి సోమవారం తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి విజయ్ ఒక వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా తమిళనాడులో ఇటీవల తీవ్ర ప్రభావం చూపిన ఫెంగాల్ తుఫాను అంశాన్ని కూడా నటుడు విజయ్ తన లేఖలో ప్రస్తావించారు. ఫెంగాల్ తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ప్రభావితమైన వారికి ఇప్పటికీ సరైన సహాయం అందలేదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయ నిధులను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని నటుడు గవర్నర్‌ను కోరారు.



## జయహో..ఇస్రో!

- పీఎస్ఎల్వీ సి 60 ప్రయోగం సక్సెస్
- నిర్ణీత కక్ష్యలోకి టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలు
- డాకింగ్ టెక్నాలజీలో అమెరికా, రష్యా, చైనా సరసన భారత్

శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ప్రయోగంలో భాగంగా శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగం విజయవంతమైంది. సోమవారం రాత్రి 10 గంటల 15 సెకన్లకు నిప్పులు చిమ్ముతూ మొదటి ప్రయోగ వేదిక నుంచి దూసుకెళ్లింది. స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) పేరిట జంట ఉపగ్రహాలను భూ కక్ష్యలో అనుసంధానం చేసే బృహత్తర ప్రయోగాన్ని చేపట్టింది. అంతరిక్షంలోనే వ్యోమనౌకలను డాకింగ్, అన్ డాకింగ్ చేయగల సాంకేతిక అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టారు. పీఎస్ఎల్వీ ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమనౌకలను అంతరిక్షంలోనే ఒకదానితో ఒకటి డాకింగ్ చేయించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. ఆ టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాల బరువు 440 కిలోలు ఉంటుందని ఇస్రో తెలిపింది. భూ ఉపరితలం నుంచి 470 కిలోమీటర్ల ఎత్తున వృత్తాకార కక్ష్యలో 2 వ్యోమ నౌకలు స్వతంత్రంగా ఏకకాలంలో డాకింగ్ అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. చంద్రుడిపై వ్యోమగామిని దించడం, జాబిల్లి నుంచి మట్టిని తీసుకురావడం, సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించాలన్న భారత్ కల



సాకారం కావాలంటే.. వ్యోమ నౌకల డాకింగ్, అన్ డాకింగ్ సాంకేతికత ఎంతో అవసరమని ఇస్రో పేర్కొంది. ఈ ప్రయోగం విజయవంతమైతే.. ఈ సాంకేతికతను కలిగిన నాలుగో దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటికే అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ సాంకేతికతను కలిగి ఉన్నాయి.

## పంజాబ్ రైతుల ఆందోళనలో ఉద్రిక్తత

పంజాబ్-ఢిల్లీ మధ్య 163 రైళ్ల రద్దు

తమ డిమాండ్లు పరిష్కరించాలని పంజాబ్ రైతులు చేపట్టిన ఆందోళన పలుచోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. చాలాచోట్ల రహదారులను మూసివేసి రైతులు పెద్దఎత్తున ధర్నాలకు దిగారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు పోలీసులు నిరసనకారులను అడ్డుకున్నారు.

రైతుల న్యాయమైన డిమాండ్లపై కేంద్రం స్పందించడం లేదంటూ సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నిరసన కొనసాగించినట్లు రైతు సంఘాల ప్రతినిధులు తెలిపారు. పటియాల-చండీగఢ్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల వద్ద రైతులు ధర్నాకు దిగడంతో ఆ మార్గంలో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అమృత్‌సర్ గోల్డెన్ గేట్ వద్ద రైతులు పెద్దసంఖ్యలో నిరసన చేపట్టారు. భటిండాలోని రాంపుర్‌లో ఎంట్రీ పాయింట్ల వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో నగరంలోకి రాకపోకలపై ప్రభావం పడింది.



బంద్ నేపథ్యంలో అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలిగించమని రైతు సంఘాల నేత సర్వాన్‌సింగ్ తెలిపారు. విమానాశ్రయాలకు వెళ్లే వారిని, జాబ్ ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారిని, ఆస్పత్రులకు వెళ్లేవారిని తాము అడ్డుకోబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు 70 ఏళ్ల రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దలేవాల్ చేపట్టిన నిరశన దీక్ష సోమవారం నాటికి 35వ రోజుకు చేరింది. వైద్య పరీక్షలకు ఆయన నిరాకరిస్తున్నారు.

బంద్ ప్రభావం రైళ్ల సర్వీసుల పైనా పడింది. ఈ కారణంగా పంజాబ్- ఢిల్లీ మధ్య 163 రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. దీంతో పంజాబ్‌లోని రైల్వేస్టేషన్లలో సరైన సమాచారం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## జిమ్మీ కార్టర్ గొప్ప రాజనీతిజ్ఞుడు

◆ ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం

న్యూఢిల్లీ: అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని, ప్రపంచ శాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. భారత్-అమెరికాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో కార్టర్ సహకారం మరువలేనిదని వ్యాఖ్యానించారు. అగ్రరాజ్యానికి అధిపతిగా తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులకు సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ. కార్టర్ 3 తెలిపారు. 1924 అక్టోబరు 1న జన్మించిన కార్టర్ 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా పనిచేశారు. ఓ రైతుగా, నేవీ ఉద్యోగిగా, గవర్నర్, ప్రెసిడెంట్‌గా అన్నింటికీ మించి ఓ మానవతావాదిగా ప్రపంచానికి ఆయన సుపరిచితులు. 2002లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. 1978లో భారత్ పర్యటనకు కార్టర్ వచ్చారు. ఆయన పర్యటనకు గుర్తుగా హర్యానాలోని ఓ గ్రామానికి కార్టర్‌పురిగా నామకరణం చేశారు.

### ఇజ్రాయెల్‌లో భారీగా ఉపాధి

# పాలస్తీనా వర్కర్ల స్థానంలో భారతీయులు



ఇజ్రాయెల్‌పై హమాస్ అక్టోబర్ 7 దాడి తర్వాత పాలస్తీనా పనివాళ్లను రాకుండా పూర్తిగా నిలిపేశారు. దీంతో వేల సంఖ్యలో వర్కర్ల కొరత ఏర్పడింది. ఇప్పుడు వారి స్థానాలను భర్తీ చేయడానికి ఇతర ఆప్షన్లను ఇజ్రాయెల్ ఎంచుకొంది. ఇప్పుడు అక్కడ స్థానిక వర్కర్స్ తోపాటు.. భారతీయులు, చైనీయులు అధికంగా కనిపిస్తున్నారు. ఇజ్రాయెల్‌లో పనిచేయడానికి ఇతర దేశాలకు చెందిన వర్కర్స్ భయపడటం లేదు. తాజాగా భారత్‌కు చెందిన రాజు నిషాద్ అనే 35 ఏళ్ల ఉద్యోగి మాట్లాడుతూ ఇక్కడ భయపడేందుకు ఏమీ లేదు. ఏమైనా గగనతల దాడులు జరుగుతుంటే తాము సురక్షిత ప్రదేశాలకు వెళతామని.. అవి ముగిసిన తర్వాత తిరిగి పనులు మొదలు పెడతామని వెల్లడించాడు. స్వదేశంలోకంటే అక్కడ మూడు రెట్లు అధిక ఆదాయం లభిస్తుందని వెల్లడించాడు. భవిష్యత్తు కోసం తాను డబ్బులు దాచుకొంటున్నట్లు తెలిపాడు.

**నిర్మాణరంగంలో కొత్త అవకాశాలు..**

ఏడాదికాలంలో భారత్‌నుంచి 16వేలమంది ఉద్యోగులు ఇక్కడికి వచ్చారు. మరింతమందిని తీసుకొచ్చేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భారతీయులు దాదాపు కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయెల్‌కు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే వేల మంది కేర్‌గివర్స్ వద్ద ఇజ్రాయెలీలను చూసుకొంటున్నారు. వజ్రాల వ్యాపారులు, ఐటీ ఉద్యోగులు కూడా ఉన్నారు. కానీ, గాజా వార్ తర్వాత మాత్రం నిర్మాణరంగ కార్మికులను కూడా ఇజ్రాయెల్ పిలిపించుకొంటోంది. ఢిల్లీకి చెందిన డైనమిక్ స్టాఫింగ్ సర్వీసెస్ సంస్థ అధిపతి అక్టోబర్ సమీర్ ఖోస్లా తర్వాత నెల రోజులకు ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడి మార్కెట్ గురించి తనకు అంతగా తెలియదని తెలిపారు. భారత్‌తో ఉన్న సంబంధాల రీత్యా.. మనవారికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారన్నారు. దాదాపు 10 వేల మందిని అక్కడికి పంపించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు..

మరోవైపు యుద్ధానికి ముందు పాలస్తీనా వర్కర్స్ స్థాయిలో ఇంకా భారతీయులు రాలేదని అక్కడి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హమాస్ దాడికి ముందు నిత్యం 80,000 మంది పాలస్తీనా వాసులు నిర్మాణరంగంలో పనిచేసేవారు. వీరితోపాటు మరో 26 వేల మంది విదేశీ పనివారు కూడా ఉండేవారు. ప్రస్తుతం కేవలం 30,000 మంది విదేశీయులు మాత్రమే అక్కడ పనిచేస్తున్నారు.

## ఘోర ప్రమాదం.. 71మంది మృతి



ఇథియోపియాలోని బోనాల జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సిదామా ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు అదుపుతప్పి నదిలో పడటంతో 71మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. డామా ప్రాంతంలోని అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ప్రయా ణికులతో సిదామా ప్రాంతంలో వెళ్తున్న ట్రక్కు అదుపు తప్పడంతో రోడ్డుపై నుంచి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 68మంది పురుషులు, ముగ్గురు స్త్రీలు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. మృతుల్లో కొందరు స్థానికంగా ఓ వివాహానికి హాజరై, తిరుగు ప్రయాణమైనట్లు సమాచారం. పేద దేశమైన ఇథియోపియాలో సరైన రోడ్డు సదుపాయాలు లేవు. అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని స్థానిక పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## వంటగదికి కిటికీలొద్దు..

### తాలిబన్ కొత్త



అఫ్గానిస్థాన్‌ను చేజిక్కించుకున్న తాలిబన్లు.. అక్కడి మహిళల హక్కులను కాలరాస్తున్నారు. తాజాగా ఆ దేశ పాలకులు తీసుకువచ్చిన డిక్రీ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొత్తగా నిర్మించే ఇళ్లల్లో మహిళలు బయటివారికి కనిపించేలా వంటగదికి కిటికీలు ఏర్పాటు చేయొద్దని ఆదేశాలు ఇవ్వడం నివ్వెరపరుస్తోంది. "వంట గదులు, ఇంటి ఆవరణ, నీటికోసం బావుల వద్దకు వచ్చిన మహిళలు బయటివారికి కనిపిస్తే అభ్యంతరకర చర్యలకు దారితీసే వీలుంది. వారు కనిపించకుండా గోడలు కట్టాలి. ఇప్పటికే స్త్రీలు బయటకు కనిపించేలా నిర్మాణాలుంటే వాటిని మూసివేయాలి" అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈనేపథ్యంలో మున్సిపల్ అధికారులు కొత్త నిర్మాణాలను పరిశీలించి, ఈ ఆదేశాల అమలును పర్యవేక్షించనున్నారు.

మతపరమైన ఆచారాల ముసుగులో మహిళల హక్కులు, స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపుతున్న తాలిబన్ ప్రభుత్వం.. ఇప్పటికే జిమ్ములు, పార్కుల్లోకి మహిళల ప్రవేశంపై నిషేధం అమలుచేస్తోంది. మిడిల్ స్కూల్, హైస్కూల్ విద్యకు బాలికల్ని దూరం చేయడం.. పలు రంగాల్లో మహిళల ఉద్యోగాలను పరిమితం చేయడం, ఆటలాడటంపై నిషేధం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు తలనుంచి కాలి వరకు దుస్తులు ధరించాలని ఆదేశించడం వంటి అనేక కఠిన ఆంక్షలు విధించారు. తాలిబన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను గతంలో ఐరాస ఖండించింది. జనజీవన స్రవంతి నుంచి మహిళల్ని క్రమపద్ధతిలో దూరం చేసే ఇలాంటి చర్యలు సరికాదని ఆందోళన వ్యక్తంచేసింది.

## అంగారకుడిపై అలానే ఉండాలి!?





మానవాళి మనుగడ, సాంకేతికత వంటి విషయాల్లో అందరికంటే ఒక అడుగు ముందేఉండి, తన అభిప్రా యాలను వ్యక్తం చేస్తుంటారు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్. తాజాగా అంగారక గ్రహంపై పాలన విధానం ఎలా ఉండాలనుకుంటున్నారో వెల్లడించారు. భవిష్యత్తులో అంగారక గ్రహంపై మానవాళి స్థిర నివాసం ఏర్పరచు కున్నాక.. అక్కడ పాలనావ్యవస్థ ఎలా పని చేస్తుంది? అంటూ ఓ నెటిజన్ పోస్టు చేశారు. దానికి మస్క్ సమాధాన మిస్తూ.. తమను ఎలా పాలించాలో అక్కడున్న వారే నిర్ణ యించు కుంటారని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు కాకుండా, ప్రజలే స్వయంగా తమ నిర్ణయాలు తీసుకునే 'ప్రత్యక్ష ప్రజాస్వామ్యా'నికే తన ఓటు అని వెల్లడించారు. 'స్పేస్ ఎక్స్'కు చెందిన స్టార్‌షిప్ ద్వారా మరో రెండేళ్లలో మానవరహిత, నాలుగేళ్లలో మానవసహిత అంగారక యాత్రలు చేపడతామ ని ధీమా వ్యక్తంచేశారు. గతంలో చెప్పినదానికంటే ముందుగానే ఈ ప్రయా ణం ఉండొచ్చని తెలుస్తోంది. మరో గ్రహంపై మానవాళి జీవనం సాగిం చాలని గత కొంతకాలంగా బలంగా వాదిస్తున్న మస్క్ ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు కూడా. అంగారకుడిపైకి 10 లక్షలమందిని తరలించేందుకు ఓ గేమ్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్టు గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో గతంలో ఓ పోస్టు చేశారు. "ఐదేళ్లలోపే ఆ గ్రహంపైకి మానవరహిత యాత్ర విజయవంతమవుతుంది. 10 ఏళ్లలోపే అక్కడికి మనుషులను కూడా పంపించగలుగుతాం. 20 ఏళ్లలో ఓ నగరాన్ని నిర్మిస్తాం. కచ్చితంగా వచ్చే 30 ఏళ్లకు అక్కడ సురక్షితంగా నాగరికత విరాజిల్లుతుంది" అని ఆయన రాసుకొచ్చారు.

భవిష్యత్తులో అంగారక గ్రహంపై చేపట్టే ప్రయోగాల కోసం స్పేస్ ఎక్స్ సంస్థ 'స్టార్ప్' పేరుతో ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్‌ను అభివృద్ధి చేస్తోంది. 500 అడుగుల పొడవుండే ఈ వాహక నౌక ప్రస్తుతం అందుబాటులో ఉన్న సూపర్ హెవీ రాకెట్ల కంటే 20శాతం పెద్దది కావడం విశేషం. ఈ రంగంలో మస్క్ భారీగా పెట్టుబడులు పెడుతున్నారు.

# కొంపముంచిన రక్షణ గోడ!

### విమాన తీవ్ర ప్రమాదానికి అదే కారణం



దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్‌పోర్టులో జరిగిన విమాన ప్రమాదంలో మరో అంశం బయటికొచ్చింది. రన్‌వే చివర కాంక్రీట్ గోడ నిర్మించడాన్ని నిపుణులు తప్పుపడుతున్నారు. అది లేకపోతే.. కనీసం కొంతమంది ప్రాణాలైనా దక్కేవని చెబుతున్నారు. ప్రమాద తీవ్రత కూడా ఈ స్థాయిలో ఉండేది కాదని అంటున్నారు. వాస్తవానికి ఈ విమానం రన్వేపై అత్యవసరంగా దిగే సమయంలో ల్యాండింగ్ గేర్ పనిచేయలేదు. దీంతో ఇది బాడీపైనే బెల్లీ ల్యాండింగ్ చేసింది. అప్పటికే ఒక ఇంజిన్‌ను పక్షి ఢీకొనడంతో దానిలో శక్తి కూడా గణనీయంగా తగ్గింది. దీంతో ల్యాండ్ అయ్యాక నియంత్రణ కోల్పోయి ముందుకు దూసుకెళ్లింది. రన్‌వే దాటాక.. చివర నిర్మించిన ఓ కాంక్రీట్ గోడను ఢీకొని ఒక్కసారిగా అగ్నిగోళంవలే మండింది. దీనిపై వైమానిక రంగ నిపుణుడు డేవిడ్ లియర్ మౌంట్ స్కై న్యూస్‌తో మాట్లాడుతూ.. అక్కడ గోడ లేకపోతే ఫెన్సింగ్ దాటుకొని విమానం సమీపంలోని పొలాల్లోకి వెళ్లి ఆగేదన్నారు. దాదాపు ప్రతి ఒక్కరి ప్రాణాలు దక్కేవన్నారు. ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వే చిన్నది కావడంవల్ల ప్రమాదం జరిగిందని వచ్చిన వార్తలను అధికారులు ఖండిస్తున్నారు. రన్వే 2,800 మీటర్ల పొడవుందని, సీ టైప్ విమానాలు దిగడానికి అనువుగానే ఉందని వివరించారు.

**సకాలంలో స్పందించలేదా..?**

చాలా యాంత్రిక, ప్రొసీజరల్ సమస్యలను ఇన్వెస్టిగేషన్ గుర్తించినట్లు ది టైమ్స్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా ఎయిర్ క్రాఫ్ట్ థ్రస్ట్ రివర్సర్స్, ఫ్లాప్స్, స్పీడ్ బ్రేక్స్ వంటివి పూర్తి స్థాయిలో పనిచేయలేదని చెబుతున్నారు. మరోవైపు ఏవియేషన్ నిపుణుడు జెఫ్రీ థాంప్సన్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా లేకుండానే విమానం నేలపైకి దిగడానికి అనుమతించినట్లుందన్నారు. పక్షులు ఇంజిన్ ఢీకొన్నా.. అత్యంత అరుదుగా మాత్రమే ఇంత భారీ ప్రమాదాలు చోటు చేసుకొంటాయని చెబుతున్నారు. మరోవైపు విమాన పైలట్‌కు 9,800 గంటల అనుభవముంది. అతడు 2019 నుంచి విధుల్లో ఉన్నాడు.

**మరో ద.కొరియా విమానంలో ల్యాండిగ్ గేర్ సమస్య**

దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం వేళ.. మరో ఆందోళనకర ఘటన చోటుచేసుకుంది. జెజు ఎయిర్‌కు చెందిన మరో విమానంలో ల్యాండింగ్ గేర్ సమస్య ఉత్పన్నమవ్వడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. జెజు ఎయిర్‌ఫ్లైట్ 7సి101 సోమవారం ఉదయం సియోల్‌లోని గింపో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జెజు ద్వీపానికి బయల్దేరింది. అయితే కొద్దిసేపటికే గింపోలో తిరిగి ల్యాండైంది. తొలుత విమానం టేకాఫ్ కాగానే ల్యాండింగ్ గేర్ సమస్యను గుర్తించడంవల్లే అది తిరిగి వెనక్కి వచ్చిందని విమానయాన సంస్థ వెల్లడించింది. జెజు ఎయిర్‌కి వున్న 41 విమానాల్లో 39 బోయింగ్ 737-800 రకానికి చెందినవి. ఆదివారం ఘోర ప్రమాదానికి గురైంది, సోమవారం ల్యాండింగ్ గేర్ సమస్యను ఎదుర్కొన్నదీ బోయింగ్ విమానమే కావడంతో ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం ప్రమాదానికి గురైన జెజు ఎయిర్ విమానం థాయ్‌లాండ్ నుంచి 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో దక్షిణ కొరియాలోని సియోల్‌కు 290 కిలోమీటర్ల దూరంలోని ముయాన్‌కు బయలుదేరింది. మరో ఐదు నిమిషాల్లో క్షేమంగా దిగుతామనుకుంటుండగా.. విమానం రన్వేపై జారుతూ.. నిప్పురవ్వలు రాజేస్తూ రక్షణ గోడ వైపు దూసుకెళ్లి, గోడను ఢీకొట్టి, పేలిపోయింది. ఇద్దరు మినహా ఏఒక్కరూ ప్రాణాలతో బయటపడలేదు.. పేలిపోయిన బోయింగ్ 737-800 జెట్ విమానం 15ఏళ్ల కిందటిది. ప్రస్తుతం దక్షిణకొరియాలో ఈ రకానికి చెందిన విమానాలు 101 ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది.

**నేనెక్కడున్నాను!?**

దక్షిణ కొరియాలోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదంలో మొత్తం 179 మంది ప్రాణాలు కోల్పోగా కేవలం ఇద్దరు మాత్రమే మృత్యుంజయులుగా మిగిలారు. ఈ ఇద్దరినీ ఫ్లైట్ అటెండెంట్లుగా గుర్తించారు. అందులో ఒకరు మహిళ, మరొకరు పురుషుడు కాగా.. వారిద్దరికీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు సమాచారం. అయితే, వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించిన వైద్యులకు ఆసక్తికర సమాధానం రావడం గమనార్హం.

విమాన ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారిని తొలుత స్థానిక మోక్పో హాంకూక్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అనంతరం సియోల్‌లోని ఎవా ఆసుపత్రికి తరలించారు. ఓ ఫ్లైట్ అటెండెంట్ లీ (33)గా గుర్తించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసిన వైద్యులతో.. "అసలేం జరిగింది? నేను ఇక్కడెందుకు ఉన్నా?" అంటూ సమాధానం వచ్చింది. ల్యాండింగ్ సమయంలో సీటు బెల్టు పెట్టుకోవడం మాత్రమే తనకు గుర్తుందని, తర్వాత ఏం జరిగిందో గుర్తులేదని చెప్పినట్టు వైద్యులు తెలిపారు. అతడు షాక్‌కు గురైనట్టు తెలుస్తోందని, ప్రయాణికుల సేవల ఇన్‌చార్జిగా ఉన్న అతడు విమానం తోకభాగంలో కూర్చున్నాడని చెప్పారు. అతడి భుజానికి, తలకు గాయాలైనట్టు వెల్లడించారు. ప్రాణాలతో బయటపడిన మరో అటెండెంట్‌ను క్వాన్ (25)గా గుర్తించారు. ఆమెకు తూర్పు సియోల్‌లోని అసన్ మెడికల్ సెంటర్‌లో చికిత్స అందిస్తున్నారు. తల, పొత్తికడుపుతోపాటు కాళ్లకు గాయాలైనట్టు వైద్యులు వెల్లడించారు. ఆమెకు ప్రాణాపాయం లేదని పేర్కొన్న వైద్యులు.. ప్రమాదం గురించి అడిగేందుకు సమయం లభించలేదని చెప్పారు.



# 8570 బంతుల్లో 9 సార్లే!

## బుమ్రా బౌలింగ్‌లో సిక్స్‌లు

టీమ్‌ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ ఎదుర్కోవడం అంత ఈజీ కాదు. అతడు సంధించే యార్కర్లకు వికెట్ కోల్పోకుండా చాలా మంది బ్యాటర్లు జాగ్రత్త పడుతుంటారు. అంతలా ఇటీవల కాలంలో బుమ్రా తన బౌలింగ్‌తో విజృంభిస్తున్నాడు. అయితే బాక్సింగ్ డే టెస్టులో 19ఏళ్ల ఆసీస్ కుర్రాడు బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ బాది అందర్నీ ఆశ్చర్యపర్చాడు.

టెస్టు ఫార్మాట్‌లో దాదాపు 4483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ రావడం అదే తొలిసారి కావడం గమనార్హం. అయితే తన 6ఏళ్ల టెస్టు కెరీర్‌లో బుమ్రా ఇప్పటివరకు 44 మ్యాచ్‌ల్లో 8570 బంతులు సంధించాడు. అందుకే కేవలం తొమ్మిదిసార్లే బంతి స్టాండ్స్‌లోకి వెళ్లింది. మరి సింగిల్ తీయడమే కష్టంగా ఉండే బుమ్రా బౌలింగ్‌లో సిక్స్‌లు బాదింది ఎవరు? ఎప్పుడు బాదారో తెలుసుకుందాం!

టీమ్‌ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ ఆదిల్ రషీద్ 2018లో సిక్సర్ బాదాడు. నాటింగ్ హామ్ వేదికగా జరిగిన టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ కొట్టాడు.

సౌతాంప్టన్ వేదికగా 2018లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ బుమ్రా ఓవర్‌లో సిక్సర్ బాదాడు.

2018లో ది ఓవల్ వేదికగా జరిగిన టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో ఇంగ్లాండ్ వికెట్ కీపర్ జోస్ బట్లర్ రెండు సిక్సర్లు కొట్టాడు.

2018లో కేప్ టౌన్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో సౌతాఫ్రికా ఆటగాడు ఏబీ డివిల్లియర్స్ సిక్స్ కొట్టాడు.

మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో 2020 జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ ఆటగాడు నాథన్ లియాన్ కూడా బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ బాదాడు.

2021లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు కెమెరాన్ గ్రీన్ సిక్స్ కొట్టాడు.

అలాగే తాజాగా ముగిసిన బాక్సింగ్ డే టెస్టులో ఆసీస్ అరంగేట్ర ప్లేయర్ కాన్ స్టాస్ అదరగొట్టాడు. బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ బాదాడు. దీంతో బుమ్రా బౌలింగ్‌లో మూడేళ్ల తర్వాత సిక్సర్ నమోదైంది.

### అదరగొడుతున్న బుమ్రా

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో 30 వికెట్లు తీసి ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్ల తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇక 2024లో మొత్తం 13 టెస్టుల్లో బుమ్రా 71 వికెట్లు పడగొట్టాడు.

# బాక్సింగ్ డే టెస్ట్.. భారత్‌పై ఆసీస్ ఘన విజయం

### 155 పరుగులకే టీమిండియా ఆలౌట్



మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా భారత జట్ల మధ్య బాక్సింగ్ డే టెస్టు జరిగింది. టీమ్ ఇండియాపై ఆసీస్ 184 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 340 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 155 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్ (84) పోరాడాడు. వివాదాస్పద నిర్ణయంతో పెవిలియన్‌కు చేరాడు. అతడికి తోడుగా రిషభ్ పంత్ (30) మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. వాషింగ్టన్ సుందర్ (5 పరుగులు నాటౌట్: 45 బంతులు) క్రీజ్‌లో ఉన్నా.. అతడికి మద్దతు ఇచ్చే బ్యాటర్ లేకుండా పోయాడు. ఆసీస్ బౌలర్లలో కమిన్స్ 3, స్కాట్ బోలాండ్ 3, నాథన్ లైయన్ 2.. స్టార్క్, హెడ్ చెరో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగులు.. భారత్ 369 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 234 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. ఐదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరి మ్యాచ్ జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా ప్రారంభం కానుంది.

***మరోసారి అదే బలహీనతతో..***

కెప్టెన్ రోహిత్ శర్మ ఆరంభంలో ఓర్పు ప్రదర్శించినప్పటికీ.. దూకుడుగా ఆడే క్రమంలో కమిన్సు దొరికిపోయాడు. కేఎల్ రాహుల్ (0)కు అదృష్టం కలిసిరాలేదు. ఒకే ఓవర్లో వీరిద్దరూ ఔటయ్యాక విరాట్ కోహ్లి క్రీజ్‌లోకి వచ్చాడు. మెల్‌బోర్న్ మైదానం కోహ్లికి అచ్చొచ్చేదని తెలుసు. ఇక్కడ అతడికి మంచి రికార్డు ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఫర్వాలేదనిపించిన కోహ్లి.. కీలకమైన రెండో ఇన్నింగ్స్ జట్టును గెలిపించే బాధ్యత తీసుకుంటాడని భావించారు. అందుకు తగ్గట్టుగానే కాస్త ఓర్పుగా ఆడాడు. కానీ, ఏమైందో తెలియదు.. మళ్లీ తన బలహీనతను బయట పెట్టుకుంటూ పెవిలియన్‌కు చేరాడు. స్టార్క్ బౌలింగ్‌లో ఆఫ్‌సైడ్‌కు వెళ్తున్న బంతిని ఆడి కోహ్లి ఔటయ్యాడు. పంత్ కూడా కీలక సమయంలో భారీ షాట్‌కు యత్నించి పెవిలియన్‌కు చేరాడు. రెండో ఇన్నింగ్స్‌లో నితీశ్ (1), జడేజా (2) ప్రభావం చూపించలేదు.

***వారి పోరాటం వృథా..***

ఆసీస్ పర్యటనలో ఒంటిచేత్తో భారత బౌలింగ్ విభాగాన్ని జస్‌ప్రీత్ బుమ్రా నడిపిస్తున్నాడు. ఈ మ్యాచ్లోనూ 9 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి భారత్‌ను కాపాడటంలో కీలక పాత్ర పోషించాడు. రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి కూడా అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే, టాప్ ఆర్డర్‌లోని మిగతా బ్యాటర్లు ఘోరంగా విఫలం కావడంతో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించిన వారి పోరాటం వృథాగా మారిపోయింది.

# రసవత్తరంగా డబ్ల్యూటీసీ ఫైనల్ రేస్

**- భారత్‌కు ఇలా కూడా ఛాన్స్ ఉంది!**

2025 వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే సౌతాఫ్రికా ఫైనల్‌కు చేరగా, రెండో స్థానం కోసం ఆయా జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరాలన్న టీమ్‌ఇండియా ఆశలు ఆవిరవుతున్నట్లు కనిపిస్తున్నాయి. తాజాగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టు ఓటమితో భారత్ ఫైనల్ అవకాశాలు పూర్తిగా సంక్లిష్టంగా మారాయి.

ఆస్ట్రేలియాకు తాజా విజయంతో ఫైనల్ చేరే అవకాశాలు మరింత మెరుగయ్యాయి. ప్రస్తుతం ఆసీస్ 61.46 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో కొనసాగుతోంది.

ప్రస్తుత డబ్ల్యూటీసీ ఈ సైకిల్‌లో భారత్ ఆడాల్సింది ఇంకో మ్యాచ్ మాత్రమే. బాక్సింగ్ డే టెస్టులో ఓటమితో ఫైనల్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. టీమ్‌ఇండియా ప్రస్తుతం 52.78 శాతంతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఈ సిరీస్‌లో ఆఖరి టెస్టులో గెలిచినా, టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరాలంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి.

కొత్త సంవత్సరంలో ఆస్ట్రేలియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో శ్రీలంకతో ఆసీస్ రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఆసీస్ 0- 2 తో ఓడితే, భారత్‌కు ఛాన్స్ ఉంటుంది. అప్పుడు భారత్ ఖాతాలో 55.26 పర్సెంటేజీ ఉంటుంది. ఆస్ట్రేలియా 53.51 శాతానికి పడిపోతుంది. ఇక శ్రీలంక 53.85 శాతం వద్దే



నిలిచిపోతుంది. అయితే ఆస్ట్రేలియాపై భారత్ ఆఖరి టెస్టులో గెలిస్తేనే ఈ సమీకరణాలు ముందుకొస్తాయి.

ఒకవేళ శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు డ్రా అయితే, అప్పుడు మెరుగైన స్థానంలో ఉన్న జట్టు టాప్ 2 లోకి చేరుతుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ నెగ్గినప్పటికీ, శ్రీలంకతో సిరీస్‌లో ఆస్ట్రేలియా ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా, టీమ్‌ఇండియా అవకాశాలు గల్లంతే.

బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ ఓడినా, మ్యాచ్‌ను డ్రా గా ముగించినా అధికారికంగా ఫైనల్ రేసు నుంచి టీమ్‌ఇండియా నిష్క్రమిస్తుంది.

### సఫారీలదే తొలి అడుగు

పాకిస్థాన్‌తో ఉత్కంఠభరితంగా జరిగిన తొలి టెస్టులో సౌతాఫ్రికా రెండు వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంతో ఆ జట్టు 66.67 శాతంతో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంది. దీంతో సఫారీలు తొలిసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడబోతున్నారు. ఇక ఫైనల్‌కు చేరే ఆ రెండో జట్టు ఏదనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై రవిశాస్త్రి కీలక వ్యాఖ్య



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ ముగిశాక రిటైర్మెంట్‌పై రోహిత్ శర్మ నిర్ణయం తీసుకుంటాడేమో అని భారత మాజీ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. సోమవారం ఆయన ఓ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడారు.'కోహ్లి మరి కొన్ని రోజులు క్రికెట్ ఆడొచ్చు. అతను ఈ రోజు ఔట్ అయిన విధానాన్ని మర్చిపోండి. విరాట్ 3 నుంచి 4 ఏళ్లు క్రికెట్ ఆడగలడు అని భావిస్తున్నా. టాప్ ఆర్డర్లో రోహిత్ శర్మ ఫుట్ వర్క్ గతంలోలాగా లేదు. బాల్ను అందుకోవడంలో విఫలం అవుతున్నాడు. ఆస్ట్రేలియా జట్టులో గెలవాలనే తపన కనిపించింది. సెకండ్ ఇన్నింగ్స్ ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ బ్యాటింగ్ చేసేటప్పుడు అతని కళ్లల్లో ఆ కసిని చూశాను. రోహిత్ బ్యాటింగ్ చేసినప్పుడు ఆస్ట్రేలియా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసింది. రోహిత్ ఎటాక్ చేసేందుకు యత్నించాడు. కానీ ఆసీస్ బౌలర్లు అతన్నీ ఔట్ చేశారు.' అని రవిశాస్త్రి అన్నాడు.

# జైస్వాల్ ఔట్‌పై వివాదం.. గవాస్కర్ సీరియస్

మెల్‌బోర్న్ టెస్టులో భారత్‌పై ఆస్ట్రేలియా 184 రన్స్ తేడాతో ఘన విజయం సాధించింది. అయితే ఇండియన్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఔటైన తీరు వివాదాస్పదమైంది. రెండో ఇన్నింగ్స్‌లో అత్యంత కీలకమైన ఆట ఆడుతున్న సమయంలో.. జైస్వాల్‌ను థార్డ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించాడు. ఆ విలువైన వికెట్ కోల్పోవడంతో.. భారత్ ఆ మ్యాచ్‌లో ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చింది.

84 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బ్యాటింగ్ చేస్తున్న జైస్వాల్.. కమ్మిన్స్ బౌలింగ్‌లో హుక్ షాట్ కొట్టాడు. నిజానికి ఆన్‌ఫీల్డ్ అంపైర్ దాన్ని ఔట్ ఇవ్వలేదు. కానీ థార్డ్ అంపైర్ సైకత్ షర్ఫుద్దౌలా అవుట్‌గా ప్రకటించాడు. బ్యాట్‌కు బంతి తగిలినట్లు స్నికోలో తేలలేదు. కానీ బంతి ప్రయాణిస్తున్న లైన్ స్వల్పంగా మారినట్లు గుర్తించిన థార్డ్ అంపైర్ అతన్ని అవుట్‌గా ప్రకటించాడు.

లెగ్ సైడ్‌లో కమ్మిన్స్ షార్ట్‌పిచ్ బంతి వేశాడు. దాన్ని హుక్ చేయబోగా, అది మిస్సైంది. కీపర్ అలెక్స్ ఆ బంతిని అందుకున్నాడు. ఆన్‌ఫీల్డ్ అంపైర్ జోయల్ విల్సన్ దాన్ని నాటౌట్‌గా ప్రకటించారు. బౌలర్ రివ్యూకు వెళ్లడంతో .. థార్డ్ అంపైర్ జోయల్ విల్సన్ ఔట్ ఇచ్చేశాడు. 208 బంతులు ఆడిన









జైస్వాల్ 84 రన్స్ వద్ద ఔటయ్యాడు.

భారత్‌ను డ్రా దిశగా తీసుకెళ్లాడని భావిస్తున్న తరుణంలో ఓపెనర్ జైస్వాల్ అవుట్ కావడంతో మ్యాచ్ స్వరూపం మారిపోయింది. ఆన్ ఫీల్డ్ అంపైర్లతో జైస్వాల్ మొరపెట్టుకున్నా ఫలితం లేకుండాపోయింది. అయితే థార్డ్ అంపైర్ నిర్ణయం సబబే అని ఛానెల్ 7లో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ అంపైర్ సైమన్ టఫెల్ పేర్కొన్నారు.

మరో వైపు మాజీ క్రికెటర్ గవాస్కర్.. థార్డ్ అంపైర్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. బంతి బ్యాట్‌కు తాకలేదన్నారు. బంతి వెళ్లిన మార్గాన్ని కేవలం ఆప్టికల్ ఇల్యూజన్‌గా ఆయన అభివర్ణించారు. స్నికో టెక్నాలజీ ద్వారా గుర్తించలేని విషయాన్ని ఎలా ఔట్‌గా పరిగణిస్తారని ప్రశ్నించారు. టెక్నాలజీతో ఔట్ నిర్ణయాన్ని తేల్చలేనప్పుడు, అసలు ఆ టెక్నాలజీ వద్దన్నారు.

# చెంచు యువరాణి నెమలి!



మంచు విష్ణు హీరోగా నటిస్తోన్న సరి కొత్త చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. ప్రీతి ముకుందన్ కథనాయికగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి హీరోయిన్ లుక్కును చిత్రబృందం షేర్ చేసింది. ఇందులో ఆమె నెమలి అనే రాకుమార్తెగా కనిపించనున్నారని తెలిపింది. "అందంలో సహజం!! తెగింపులో సాహసం! ప్రేమలో అసాధారణం! భక్తిలో పారవశ్యం! కన్నప్పకి సర్వస్వం! చెంచు యువరాణి నెమలి!" అని టీమ్ పేర్కొంది. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధమవుతోంది. పాన్ ఇండియా మూవీగా దీనిని విడుదల చేయనున్నారు. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని చిత్రబృందం ఇప్పటికే తెలిపింది. ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో మోహన్ బాబు నటిస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇందులో యాక్ట్ చేసిన నటీనటుల పోస్టర్లను చిత్రబృందం ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరంగేట్రం చేస్తున్నాడు. ఆయన కుమార్తెలు కూడా ఇందులో యాక్ట్ చేస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. వచ్చే ఏడాదిలో ఇది విడుదల కానుంది.

# మీ జీవితాలు మారాలంటే..: పూరీ



దర్శకుడు పూరి జగన్నాథ్ 'పూరి మ్యూజింగ్స్' పేరిట పాడ్‌కాస్ట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు ఆసక్తికర అంశాలను పరిచయం చేసిన ఆయన తాజాగా సోషల్ మీడియా వినియోగంపై అభిప్రాయం వ్యక్తం చేశారు. దానికి దూరంగా ఉంటే జీవితాలు మారతాయని, విడాకులు తీసుకునే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. 'న్యూ రిజల్యూషన్' టాపిక్ గురించి ఆయన మాటల్లోనే..

"సోషల్ మీడియా చాలా పవర్ఫుల్ టూల్. దాని ప్రారంభ దశలో కమ్యూనికేషన్ పెరిగిందనుకున్నాం. కానీ, రానురానూ అది మన జీవితాల్లో దెయ్యంలా మారింది. దానివల్ల ఇతరులతో పోల్చుకోవడం ఎక్కువైంది. ప్రతి దాన్నీ ఫొటో తీసి చూపించడం ఎక్కువైంది. భర్తతో కాపురం చేయడం కంటే.. తమ భాగస్వామితో అన్యోన్యంగా ఉన్నట్టు ఫొటోలు పోస్టు చేయడంపై చాలామందికి ఆసక్తి పెరిగింది. కొత్త దుస్తులు ధరిస్తే ఓ ఫొటో తీయాలి. బెడ్ రూమ్‌లో ఫొటో, తింటునప్పుడు ఓ ఫొటో. డిజిటల్ అడిక్షన్ పెరిగిపోయింది. దీనికి తోడు ట్రోలర్స్, మన చుట్టూ జాబ్‌లేని వారు ఎంతోమంది ఉన్నారు. మీరు చూపించే ఫొటోలు వారికి నచ్చవు. అసూయ పడతారు. బికినీ వేసుకుని మాల్దీవుల్లో దిగిన ఫొటో మీరు పంచుకుంటే.. అది చూసిన ట్రోలర్స్ కామెంట్స్ చేస్తారు. కొందరు ప్రశ్నిస్తారు. మరికొందరు అసభ్యకరంగా మాట్లాడతారు. వాటన్నింటినీ చదువుతూ పనులు మానేసి మీరు ఏడుస్తూ పడుకుంటారు. ఎందుకంటే మీరు కూడా జాబ్‌లేని వారే! దానివల్ల రోజూ మీరు కుంగిపోతూ బతుకుతారు"

"ఈ సోషల్ మీడియా పోస్టుల వల్ల ఎంతోమంది దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. బంధాలు దెబ్బతింటున్నాయి. 10 విడాకుల్లో 3 సోషల్ మీడియా కారణంగా అవుతున్నాయని తాజాగా నిర్వహించిన సర్వే వెల్లడించింది. మీ ఇంట్లో జరిగే గొడవలకు సోషల్ మీడియానే కారణం. మీరు రిలేషన్ షిప్‌లో ఉన్నా.. పెళ్లైనా దయచేసి దానికి దూరంగా ఉండండి. మీ భర్తే ప్రపంచం అనుకున్నప్పుడు మిగిలిన ప్రపంచం మీకెందుకు? మీ కుటుంబం బాగుండాలని కోరుకుంటే అవన్నీ ఎందుకు? ప్రతి క్షణం మీ జీవితంలో ఏం జరుగుతుందోనని లైవ్ టెలికాస్ట్ ఆపేయండి. మీరు ఆనందంగా ఉన్నా పోస్టు పెట్టొద్దు. బాధలో ఉన్నా పోస్టు పెట్టొద్దు. ముఖ్యంగా అమ్మాయిలు. వాళ్ల ఇన్స్టాగ్రామ్ చెక్ చేస్తే వాళ్లింట్లో ఏం జరుగుతుందో చెప్పేయొచ్చు. ఎవరితో ఏం గొడవ అవుతుందో ఊహించొచ్చు. అత్తతో గొడవ అయితే ఒక పోస్టు, భర్తతో గొడవ అయితే మరో పోస్టు. అది చూసి వెంటనే మరో మహిళ ఫోన్ చేస్తుంది. 'ఎందుకో తెలియదు అక్కా.. నువ్వు కలలోకి వచ్చావ్. ఇంట్లో అంతా ఓకేగా' అని మాట్లాడడం ప్రారంభిస్తుంది. మనం ఏడుస్తూ అన్నీ చెప్పేస్తాం. ఎందుకంటే మనకు బుద్ధి లేదు.. కుటుంబ విషయాలు చెప్పకూడదనే ఇంగితజ్ఞానం కూడా లేదు"

"ఒకటి గుర్తు పెట్టుకోండి.. మీరు ఏ పోస్టు పెట్టినా నెగెటివిటీని ఆకర్షిస్తున్నట్టే మీ కుక్క ఫొటో పెడితే.. తర్వాత అది హాస్పిటల్లో చేరుతుంది. మీ భర్త ఫొటో పెడితే ఆయన అనారోగ్యంతో కిందపడిపోతాడు. డైనింగ్ టేబుల్ వద్ద దిగిన గ్రూప్ ఫొటో పెడితే ఫుడ్ పాయిజన్ అయి ఎవరో ఒకరు చనిపోతారు. ఇతరుల ఏడుపు తగిలి.. మిమ్మల్ని దరిద్రం చుట్టుకుంటుంది. అందుకే నెగెటివిటీని అట్రాక్ట్ చేయొద్దు. ప్రపంచంలోని 5 బిలియన్ మంది సోషల్ మీడియాలోనే ఏడుస్తున్నారు. అందులో మన దేశం అగ్రస్థానంలో ఉంది. నా మాట విని.. ముఖ్యంగా పెళ్లైన వారంతా సోషల్ మీడియాకు దూరంగా ఉంటామని కొత్త సంవత్సరంలో తీర్మానించుకోండి. మీ ఆలోచనలు మారుతాయి, జీవితాలు మారుతాయి, విడాకులు తగ్గుతాయి. ఈ రోజుల్లో డిజిటల్ డిటాక్స్ ఎంతో అవసరం. కనీసం ఒక్క నెల అయినా ప్రయత్నించండి. మనశ్శాంతి అంటే ఏంటో చూస్తారు" అని పేర్కొన్నారు.

# ప్లీజ్.. అలా చేయొద్దు!



తనపై అభిమానులు చూపే ప్రేమ తీరును మార్చుకోవాలని నటుడు యశ్ విజ్ఞప్తి చేశారు. తన పుట్టిన రోజుని పురస్కరించుకుని బహిరం గంగా వేడుకలు చేయొద్దని కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా లో పోస్టు పెట్టారు. "కొత్త సంవత్సరం వస్తుందంటే మనం కొత్త నిర్ణయాలు తీసుకోవాలి. జీవితంలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలి. ఎన్నో ఏళ్లుగా మీరంతా నాపై చూపిస్తున్న అభిమానం అసాధారణమైంది. ఆ క్రమంలో దురదృష్టవశాత్తూ కొన్ని సంఘటనలూ జరిగాయి. మన ప్రేమ భాషను మార్చుకోవాల్సిన సమయమిది. ముఖ్యంగా నా బర్త్డే సెలబ్రేషన్స్ విషయంలో.. మీ అభిమానాన్ని, ప్రేమను గ్రాండ్ ఈవెంట్స్లో చూపే ప్రయత్నం చేయొద్దు. మీరంతా సురక్షితంగా ఉండడం, అనుకున్న లక్ష్యాలు చేరుకోవడం, ఆనందంగా ఉండడమే నాకు పెద్ద బహుమతి. సినిమా షూటింగ్ కారణంగా నా పుట్టినరోజున సిటీలో ఉండను. కానీ, మీరు హృదయపూర్వకంగా చెప్పే శుభాకాంక్షలు నాకు చేరతాయి. నాలో స్ఫూర్తి నింపుతాయి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిమానులందరికీ ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# చిరంజీవిని కొత్త అవతార్‌లో చూపిస్తా



అగ్ర కథానాయకుడు చిరంజీవి, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రకటించిన ఈ చిత్రాన్ని ఉద్దేశించి తాజాగా శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తనకెంతో ప్రత్యేకమన్నారు. "చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగాను. ఈరోజు ఆయనతో పనిచేస్తున్నానంటే నమ్మలేకపోతున్నా. ఆయన గత చిత్రాలతో పోలిస్తే ఇది ఎంతో ప్రత్యేకం, విభిన్నంగా ఉంటుంది. మా సినిమాలో మీరు ఆయన్ని వింటేజ్ లుక్‌లో చూడరు కానీ, కొత్త అవతార్‌లో చూడనున్నారు. ఆయన రోల్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంటుంది. దాదాపు 48 గంటల్లోనే మేము స్క్రిప్ట్ ఫైనల్ చేసేశాం. ఆయన ఉత్సుకత నాలో ఎంతో స్ఫూర్తి నింపింది. చిరంజీవి కారవాన్ నుంచి బయటకు వచ్చేవరకే నేను ఆయన అభిమానిని. ఒక్కసారి సెట్లోకి అడుగుపెట్టారంటే నా సినిమాలో ఆయన ఒక పాత్ర" అని శ్రీకాంత్ ఓదెల తెలిపారు.

తన తండ్రివల్లే తాను 'దసరా' కథ సిద్ధం చేయగలిగానని అన్నారు. "2019లో విడుదలైన 'బ్రోచేవారెవరురా' చూసిన తర్వాత నా మనసు మార్చుకున్నా. సినిమాల్లోకి అడుగుపెట్టాలని గట్టిగా నిర్ణయించుకున్నా. సర్టిఫికేట్స్ అన్నీ తగల పెట్టేశా. ఆ విధంగా సినిమాల్లోకి వచ్చా. నా చిన్నతనంలో మా నాన్న బొగ్గు గనుల్లో పనిచేయడానికి వెళ్లేవారు. ఆ స్ఫూర్తితోనే 'దసరా' రాశా" అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు శ్రీకాంత్. సుకుమార్ వద్ద వర్క్ చేశారు. గతేడాది విడుదలైన 'దసరా'తో ఆయన డైరెక్టర్‌గా తొలి అడుగు వేశారు. తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం నానితో 'ది ప్యారడైజ్' కోసం వర్క్ చేస్తున్నారు. ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఇటీవల చిరంజీవితో ప్రాజెక్ట్ ప్రకటించారు. దీనికి నాని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. చేతులకు రక్తం కారుతున్న పోస్టర్ను షేర్ చేస్తూ.. 'హింసలోనే అతడు తన శాంతిని వెతుక్కున్నాడు' అని చిత్రబృందం అనౌన్స్‌మెంట్ పోస్టర్ షేర్ చేసిన విషయం తెలిసిందే.

# ఓ.జీ అంటే...: పవన్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే మరోవైపు ఇప్పటికే ఒప్పుకొన్న సినిమాలను పూర్తి చేసే పనిలో ఉన్నారు పవన్కల్యాణ్. ఆయన కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో వస్తున్న గ్యాంగ్‌స్టర్ మూవీ 'ఓజీ'. ఇటీవల పవన్ ఎక్కడకు వెళ్లినా, 'ఓజీ.. ఓజీ..' అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నారు. అభిమానులు అలా అనగానే ముసిముసి నవ్వులు నవ్వే పవన్ కడపలో మాత్రం అసహనం వ్యక్తం చేశారు. "ఏంటయ్యా మీరు. ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు. పక్కకు రండి" అంటూ చిరాకుపడ్డారు. తాజాగా మంగళగిరిలో విలేకరులతో జరిగిన చిట్‌చాట్‌లో తన సినిమాలపై మాట్లాడారు.

"ఓజీ 1980–90ల మధ్య జరిగే కథ. ఓజీ అంటే.. ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్. అభిమానులు ఎక్కడికి వెళ్లినా.. ఓజీ ఓజీ అని అరుస్తున్నారు. అవి నాకు బెదిరింపుల్లాగా అనిపిస్తున్నాయి. నేను ఒప్పుకొన్న అన్ని సినిమాలకూ డేట్స్ ఇచ్చాను. వాళ్లే సరిగా సద్వినియోగం చేసుకోలేదు. 'హరిహర వీరమల్లు' మరో ఎనిమిది రోజుల షూటింగ్ మాత్రమే ఉంది. ఒకదాని తర్వాత ఒకటి అన్ని చిత్రాలు పూర్తి చేస్తాను" అని అన్నారు.

## గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు...

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని వ్యాఖ్యానించారు. "తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడు. కిందిస్థాయినుంచి ఎదిగారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్ షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2 వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుంది. అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సింది"

"అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్లో ఉంది"

"సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్ కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు"

## క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి

"సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. రాష్ట్రంలో పాపికొండలు వంటి చక్కటి లొకేషన్లు ఉన్నాయి. విజయనగరం అటవీ ప్రాంతంలోనూ అందమైన ప్రదేశాలున్నాయి. ఈ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు అవసరం. ఇండస్ట్రీలో క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కూల్స్ రావాలి. అప్పుడే మంచి సినిమాలు సాధ్యం" అని పవన్ కల్యాణ్ అన్నారు.